


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


**Voice of the leader**

కళాతపస్వి కె విశ్వనాథ్ గారి సతీమణి జయలక్ష్మి గారి మరణం బాధాకరం. వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి. ఆవిడ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ దేవుడిని ప్రార్థిస్తున్నాను.

FIRST MULTIMEDIA E-PAPER IN ANDHRA PRADESH

# నీది గవర్నమెంట్ ఆర్డర్.. నాది పబ్లిక్ ఆర్డర్

**- జగన్‌ను ఉద్దేశించి నారాలోకేష్**

* హామీలు అమలుచేస్తే వాహనం, మైకు, స్టూలు ఇచ్చేస్తా
* దళితులను చంపిన వారికి సన్మానాలా?
* రాయలసీమ ద్రోహి జగన్
* చంద్రగిరిలో పసుపుజండా ఎగరాలి
* తొండవాడ బహిరంగ సభలో లోకేష్



గవర్నమెంట్ ఆర్డర్‌తో జగన్ నన్ను ఆపాలని చూస్తున్నాడు. కానీ నేను ప్రజలపక్షాన వారి గొంతుక వినిపించేందుకు పబ్లిక్ ఆర్డర్ ను గౌరవించి పాదయాత్ర జరుపుతున్నాను అని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్రలో భాగంగా చంద్రగిరి నియోజకవర్గం తొండవాడలో సోమవారం జరిగిన భారీ బహిరంగ సభలో లోకేష్ ప్రసంగించారు. ప్రభుత్వ ఆర్డర్ తో తన వెంట వందలాది మండి పోలీసులు, వజ్ర వాహనం, ఇంటెలిజెన్స్ సిబ్బందిని తిప్పుతున్నారని లోకేష్ చెప్పారు. 2019 ఎన్నికల సమయంలో యువతకు జగన్ ఇచ్చిన హామీలైన 2.30 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు, యేటా 6,50 పోలీసులు నియమకాలు, మెగా డీఎస్సీ వంటి హామీలు నెరవేలిస్తే తన ప్రచార వాహనాన్ని స్వచ్ఛందంగా ఇచ్చివేస్తానని లోకేష్ వెల్లడించారు. 45 ఏళ్లకే బీసీ, ఎస్సీ, ఎస్టీ మహిళలకు పెన్షన్, ఎంతమంది పిల్లలు వున్న అమ్మఒడి వర్తింపు, మద్యపాన నిషేధం వంటి హామీలు నిలబెట్టుకుంటే తన మైకు ను సరెండర్ చేస్తానని, పోలీసులకు బకాయిపడిన పెండింగ్ 4 సరేండర్ లు, 8టి ఏ, డి ఏ బిల్లులు, మెడికల్ బిల్లులు ఇచ్చేస్తే తన స్టూలు సైతం జగన్ కె ఇచ్చేస్తానని లోకేష్ తెలిపారు. జగన్ రెడ్డి జలగలా అందర్నీ పీల్చేస్తున్నదని విమర్శించారు. ఒన్ టైమ్ సెటిల్మెంట్ పేరుతో పదివేలు లాక్కుని పనికిరాని పట్టాలు ఇచ్చారని, అవి బ్యాంకులలో చెల్లుబాటు కావటంలేదని, రుణం రావటం లేదని చెప్పారు. నాలుగేళ్లపాటు ఇంట్లో పడుకుని వున్న ప్యాలెస్ పిల్లి, యువగళం దెబ్బకు పల్లెనిద్రకు వెళతానంటున్నదని ఎద్దేవా చేశారు. నిత్యవసరాలు, డీజిలు, పెట్రోలు, గ్యాస్, ఇసుక,

# అధికారపార్టీ ఉక్కిరిబిక్కిరి





* ఒకవైపు చంద్రబాబు .. మరోవైపు లోకేష్ దూకుడు
* జోడుగుర్రాల స్వారీతో వేగంపెరిగిన టిడిపి రథం
* వైసీపీపై విమర్శలకు పదును
* ఎమ్మెల్సీ ఎన్నికలకు దిశానిర్దేశం

తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌లు ఇరువురూ ప్రజల్లో దూసుకుపోతున్నారు. వారిరువురూ జోడు గుర్రాల మాదిరి విరామమెరుగక పార్టీ రథాన్ని పరుగులు తీయిస్తున్నారు. యువగళం పాదయాత్రతో లోకేష్ జన సునామీ సృష్టిస్తున్నారు. పార్టీ మూలాలను మారుమూల ప్రాంతాలు, అట్టడుగు శ్రేణులు ముంగిటకు తీసుకెళుతున్నారు. అన్ని వర్గాల ప్రజలతో మమేకమై వారిలో భరోసాను నింపుతున్నారు. ప్రజల కష్టాలను కళ్ళారా చూస్తూ, వాటి పరిష్కారానికి ఆచరణ సాధ్యమైన హామీలను మాత్రమే ఇస్తూ ముందుకు సాగుతున్నారు. అదే సమయంలో వైసీపీ ప్రభుత్వం, సిఎం జగన్, ఇతర నాయకులపై పదునైన విమర్శలు సంధిస్తున్నారు. యువగళం పాదయాత్ర ప్రారంభం అయిన కొద్దిరోజుల్లోనే తనను తాను నిరూపించుకొని, భవిష్యత్ ఆశాజ్యోతి గా ప్రజల మన్ననలు అందుకుంటున్నారు. అదేవిధంగా తొలుత తేలిగ్గా కొట్టిపారేసిన యువగళం పాదయాత్ర రానురాను రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తుండటం అధికార పార్టీ నాయకులలో కలవరం పుట్టిస్తోంది. లోకేష్ పాదయాత్రకు అడుగడుగునా ఆటంకాలు



మా వద్ద బలిమాలడాలు ఏవీ ఉండవు, దబాయించడమే, కాబట్టి ఎమ్మెల్సీ ఎన్నికల్లో మేమే గెలుస్తాం!

# దళిత స్వావలంబనకు కృషి

**నారా లోకేష్ వెల్లడి**



టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే వైసీపీ రద్దుచేసిన సంక్షేమ పథకాలు అన్నింటిని పునరుద్ధరించటంతో పాటు ఏసీ కార్పొరేషన్ కు నిధులుయిచ్చి దళిత స్వావలంబనకు కృషి చేయగలమని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ హామీ ఇచ్చారు. ఎస్సీ, ఎస్టీలపై జగన్ ప్రభుత్వం బనాయించిన తప్పుడు కేసులన్నింటిని ఎత్తివేయగలమని చెప్పారు. యువగళం పాదయాత్రలో భాగంగా చంద్రగిరి నియోజకవర్గం శానంభట్ల లో సోమవారం దళితులతో లోకేష్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా తాము ఎదుర్కొంటున్న సమస్యల గురించి దళిత ప్రతినిధులు లోకేష్ కు వివరించారు. వాటిపై లోకేష్ స్పందిస్తూ టిడిపి అధికారంలోకి రాగానే వైసీపీ రద్దుచేసిన 27 ఎస్సీ పథకాలను

# నీది గవర్నమెంట్ ఆర్డర్.. నాది పబ్లిక్ ఆర్డర్



(మొదటిపేజి తరువాయి)

సిమెంట్, ఇంటిపన్ను, చెత్తపన్ను, విద్యుత్ ఛార్జీలు ధరలు విపరీతంగా పెంచేసి సామాన్యుల నడ్డి విరిచారని విమర్శించారు. దళితుల ఓట్లతో గద్దెనెక్కిన జగన్ ఇప్పుడు దళితులకు గుండు కొట్టిస్తున్నారని ఆరోపించారు. సుబ్రహ్మణ్యం ని చంపిన వారికి సన్మానాలు, చేయ్యమ్, డాక్టర్ సుధాకర్, కిరణ్, ఓం ప్రతాప్ లాంటి వారిని పొట్టనబెట్టుకోవటమే అందుకు నిదర్శనమన్నారు. జగన్ పాదం దరిద్రపు పాదం, ఆయన పాలనలో అన్నీ అరిష్టాలే జరుగుతున్నాయని లోకేష్ విమర్శించారు. కచ్చలూరు బోటు ప్రమాదంలో 51మంది, ఎల్జీ పాలిమర్స్ ఘటనలో 15మంది, అన్నమయ్య డ్యామ్ ఘటనలో 62మంది మరణించారని వివరించారు.

**రాయలసీమకు పట్టిన శని**

జగన్, రాయలసీమకు పట్టిన శని అని లోకేష్ విమర్శించారు. కడప జిల్లాకు స్టీల్ ఫ్యాక్టరీ లేదన్నారు. అప్పర్ తుంగభద్రకు రూ.5,300 కోట్లు కేంద్రం కేటాయించిందని, అది పూర్తయితే రాయలసీమ ఎడారిగా మారిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అమరరాజా ఫ్యాక్టరీని జగన్ రాష్ట్రం నుంచి తరిమేస్తే, తెలంగాణ మంత్రి కేటీఆర్ రెడ్ కార్పెట్ వేసి ఆహ్వానించారని చెప్పారు. ఆ కంపెనీ తరలిపోవటం వల్ల 20వేలమంది ఉద్యోగావకాశాలు కోల్పోయారన్నారు. జగన్ రెడ్డి కొబ్బరికాయ కొట్టడానికి సైతం వంగలేని ముసలోడయ్యారని చెప్పారు. వెయిమంది పోలీసులు అడ్డుకున్న, 7 కిలోమీటర్లు వేగంగా నడచి సభపెట్టిన చంద్రబాబు ఎప్పటికీ యువకుడేనని లోకేష్ చెప్పారు. చంద్రబాబు రాయలసీమకు ఎన్నో కంపెనీలను తీసుకువస్తే, జగన్ వాటన్నింటిని తరిమేశాడని చెప్పారు. జగన్ రెడ్డి రాయలసీమ ద్రోహి అని విమర్శించారు. జగన్ హయాంలో అంబేద్కర్ రాజ్యాంగానికి బదులుగా, రాజారెడ్డి ఫ్యాక్షన్ రాజ్యాంగం అమలవుతున్నదని ఆరోపించారు. కలియుగదైవమైన వెంకటేశ్వరస్వామి ఆలయంలోని బోర్డు సభ్యుల పోస్టులను సైతం జగన్ అమ్ముకొని, నేరచరిత్ర వున్నవారిని సైతం నియమించారన్నారు. టీటీడీ భూములను సైతం అమ్మేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. జబర్దస్త్ ఆంటీ, నారస్వామి, చిత్తూరుజిల్లా వైసీపీ నాయకులు వెంకటేశ్వరస్వామి ఆలయం దర్శనం టిక్కెట్లను అమ్ముకుంటున్నారన్నారు. పింక్ డైమండ్ ఎక్కడ వున్నదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

**మూడు 'సి' లు**

చంద్రగిరి లో మూడు సి లు వున్నాయని లోకేష్ చెప్పారు. చంద్రగిరి, చెవిరెడ్డి, చెవిలో పువ్వు అని వివరించారు. చంద్గిరిలో చెవిరెడ్డి కొండంత దోచుకొని ప్రజల చెవిలో పువ్వులు పెడుతున్నాడని విమర్శించారు. ఎంఎల్ఏ, తుడా ఛైర్మన్, టీటీడీ బోర్డు సభ్యుడు, ప్రభుత్వ విప్ అనే నాలుగు పదవులు చేతిలో పెట్టుకొని దోచుకోవటమే పనిగా పెట్టుకున్నారని చెప్పారు. చెవిరెడ్డి తమ్ముడు రఘు, చెవిరెడ్డి కంటే ఎక్కువ అధికారం చలాయిస్తున్నాడని తెలిపారు. రూ.120 కోట్ల విలువైన 60 ఎకరాలు భూమిని దోచుకున్నాడని ఆరోపించారు. చంద్రగిరి ప్రజలను గంజాయికి బానిసలను చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

**చరిత్ర తిరగ రాయాలి**

చంద్రగిరిలో పసుపుజండా ఎగిరి 30 ఏళ్ళు అయింది. చరిత్ర తిరగరాయండి. నానిని భారీ మెజారిటీ తో గెలిపించండి. చంద్రగిరి నియోజకవర్గంలో తెలుగుదేశం జండా ఎగురవేయండి అని లోకేష్ పిలుపునిచ్చారు. చంద్రగిరిని అభివృద్ధి చేసే బాధ్యత తాను స్వీకరించగలనని లోకేష్ హామీ ఇచ్చారు. టిడిపి అధికారంలోకి రాగానే గాలేరు - నగరి, హంద్రీ నీవా పూర్తి చేసి, తాగునీరందించటంతో బాటు వరి, మామిడి రైతులకు గిట్టుబాటు ధరలు కల్పిస్తామని చెప్పారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు కల్పించే విధంగా కంపెనీలు తీసుకువస్తామని వెల్లడించారు.





# అధికారపార్టీ ఉక్కిరిబిక్కిరి

(మొదటిపేజి తరువాయి)

వాటిని సమర్థంగా అధిగమిస్తూ ముందుకు సాగుతుండటం అధికార పార్టీలో మరింత గుబులు రేపుతోంది. తనకు ఎదురైన ఆటంకాన్ని తనను తాను నిరూపించుకునే అవకాశంగా లోకేష్ ముందుకు సాగుతున్న తీరు సీనియర్ నాయకులను సైతం అబ్బురపరుస్తోంది. పార్టీకి చెందిన సీనియర్ నాయకులు రోజుకొకరు వంతున యువగళం పాదయాత్రలో పాల్గొంటూ సంఘీభావం తెలుపుతున్నారు.

అదేసమయంలో చంద్రబాబు అదును చూసి తన వ్యూహాలు అమలు పరచసాగారు. ఒకవైపు యువగళం పాదయాత్ర జరుగుతుండగానే, చంద్రబాబు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం చేపట్టారు. యధావిధిగా ఆ కార్యక్రమానికి సైతం అడ్డంకులు సృష్టించే ప్రయత్నాలు జరిగాయి. అయితే రాజకీయ వ్యూహాలలో ఆరితేరిన అపర చాణక్యుడైన చంద్రబాబు ముందు వైసీపీ నాయకుల ఆటలు సాగలేదు. చంద్రబాబు వ్యూహాలతో పాటు ప్రజానీకం సైతం పెద్ద ఎత్తున మద్దతు నీయటంతో అధికార పార్టీ చేష్టలుడిగి చూస్తుండటం మినహా మరేమీ చేయలేకపోయింది. అందుకు అనపర్తిలో జరిగిన సంఘటనే నిదర్శనం. సిఎం సొంత సామాజికవర్గం అత్యధికంగా వున్న అనపర్తి వంటి చోట ప్రజలు చంద్రబాబుకు బ్రహ్మరథం పట్టడం, ప్రజల ఆకాంక్షలు ఏవిధంగా వున్నాయో స్పష్టం చేస్తుంది. అదే సమయంలో పార్టీలో సైతం చంద్రబాబు నూతనోత్తేజం నింపుతున్నారు. అయిదు పార్లమెంట్ నియోజకవర్గాలను ఒక జోన్ గా విభజించి, సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఇప్పటికే ఏలూరులో జోన్ 2 సమావేశం పూర్తయింది. ఎన్నికలు ఏ క్షణంలో జరిగినా ఎదుర్కొనేలా పార్టీ శ్రేణులను సమాయత్తం చేస్తూ, వారికి దిశానిర్దేశం చేస్తున్నారు.

ప్రతిరోజూ టెలీకాన్ఫరెన్స్‌లు నిర్వహిస్తున్నారు. శాసనమండలి పట్టభద్రుల నియోజకవర్గాలకు జరుగుతున్న ఎన్నికలపై సమీక్షలు జరుపుతున్నారు. పట్టభద్రుల నియోజకవర్గాలకు టిడిపి అభ్యర్థులుగా పోటీ చేస్తున్న డాక్టర్ వేపాడ చిరంజీవిరావు, భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, కంచర్ల శ్రీకాంత్ లను ఎట్టి పరిస్థితులలో గెలిపించాలని, అందుకు నాయకులందరూ బాధ్యత తీసుకోవాలని ఆదేశించారు. ఎమ్మెల్సీ ఎన్నికలలో నిర్లక్ష్యం వహించే నాయకులను సహించేది లేదని గట్టిగా హెచ్చరిస్తున్నారు. ఒక వైపు చంద్రబాబు, మరోవైపు లోకేష్ ప్రదర్శిస్తున్న దూకుడు తో అధికార పార్టీకి ఊపిరిసలపటం లేదు.

# దళిత స్వావలంబనకు కృషి

(మొదటిపేజి తరువాయి)

పునరుద్ధరించనున్నట్టు చెప్పారు. ఎస్సీ, ఎస్టీ ,బీసీల ఓట్లతో అధికారంలోకి వచ్చిన జగన్ వాలపైనే కక్షపూరితంగా వ్యవహరిస్తూ యముడిలా మరాడని విమర్శించారు. దళితుల రైతులపైనా ఎస్సీ, ఎస్టీ చట్టాన్ని ప్రయోగించి బేడీలు వేసిన నీచుడు జగన్ అని ధ్వజమెత్తారు. మాస్కు అడిగినందుకు విశాఖలో డాక్టర్ సుధాకర్ ను పిచ్చోడని ముద్రవేసి, చంపారు. ఇసుక మాఫియాని ప్రశ్నించినందుకు రాజమండ్రి లో వరప్రసాద్ కు శిరోముండనం చేశారు. చిత్తూరులో మద్యం మాఫియాను ప్రశ్నించినందుకు ఓం ప్రతాప్ ని హతమార్చారు. మాస్కు పెట్టుకోలేదనే సాకుతో చీరాలలో కిరణ్ ను కొట్టి చంపారు. జగన్ పాలనలో దళితులకు రక్షణ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ అధికారంలోకి వచ్చాక ఎస్సీ, ఎస్టీలకు చెందిన 12 వేల ఎకరాల భూములను లాక్కుని తీరని అన్యాయం చేశాడన్నారు. ఎస్సీ, ఎస్టీలకు చెందాల్సిన రూ.12వేల కోట్ల సబ్ ప్లాన్ నిధులను దారిమళ్ళించరని ఆరోపించారు. తమకు జరుగుతున్నా అన్యాయాలపై ప్రశ్నిస్తున్న దళితులపై తప్పుడు కేసులు బనాయించడం, దాడులకు తెగబడటం వైసీపీ ప్రభుత్వం లో నిత్యకృత్యంగా మారిందని విమర్శించారు.

**మీ సేవలు నిర్వీర్యం**

ఆన్ లైన్ విధానం ద్వారా తమ ఆటలు సాగవనే ఉద్దేశంతో మీ సేవలను నిర్వీర్యం చేస్తున్నారని లోకేష్ ఆరోపించారు. తొండవాడ లో మీ సేవ మిత్రా లు లోకేష్ ను కలిసి సమస్యలను విన్నవించుకున్నారు.



వాటిపై లోకేష్ స్పందిస్తూ జగన్ ప్రభుత్వమే ఒక లంచగొండి ప్రభుత్వమని విమర్శించారు. ఇసుక, మద్యం అమ్మకాలలో నగదు చెల్లింపుల విధానంద్వారా వేలకోట్ల రూప్యలా దోపిడీకి తెరదీశారన్నారు. సిఎం నుంచి ఎంఎల్ఏ ల వరకు ప్రజలను అడ్డంగా దోచుకోవటమే పనిగా పెట్టుకున్నారని చెప్పారు. టిడిపి హయాంలో మీ సేవ ల ద్వారా ప్రజలకు సేవలందించటంతో పాటు వేలాదిమంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించినట్టు తెలిపారు. టీడిపి అధికరంలోకి రాగానే మీ సేవ లను మరింత పటిష్టం చేసి పథకాల అమలు, వివిధ రకాల సర్టిఫికేట్ ల జారీలో జాప్యాన్ని నివారించేందుకు చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.

చైతన్యరథం

# చంద్రగిరిలో యువనేతకు జన నీరాజనం

ఆప్యాయంగా పలకరిస్తూ...అక్కున చేర్చుకుంటూ...! - ఉత్సాహంగా సాగిన 29వరోజు యువగళం పాదయాత్ర







రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి అరాచక పాలనపై ప్రజలను చైతన్యవంతం చేయడమే లక్ష్యంగా యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర ప్రజల



ఆశీస్సులతో విజయవంతంగా ముందుకు సాగుతోంది. 29వరోజు (సోమవారం) యువగళం పాదయాత్ర చంద్రగిరి నియోజకవర్గం చంద్రగిరి మండలంలో కొనసాగింది. చంద్రగిరిలో స్థానిక ప్రజలనుంచి యువనేతకు అపూర్వస్వాగతం లభించింది. పార్టీ కార్యకర్తలు, అభిమానులు యువనేతపై పూలవర్షం కురిపించి జయజయధ్వానాలు చేశారు. యువతీయువకులు కేరింతలు కొడుతూ, నినాదాలు చేస్తూ యువనేతను స్వాగతించారు. సోమవారం సాయంత్రం యువనేత చంద్రగిరి చేరుకునే సమయానికి జనం యువనేత కోసం రోడ్లవెంట నిలబడి వేచిచూశారు.

శివగిరి విడిది కేంద్రం నుండి పాదయాత్ర ప్రారంభం కాగా, శివగిరి గ్రామ మహిళలు యువనేతకు హారతులు పట్టి దీవెనలు అందించారు. శానంబట్ల గ్రామంలో వేద పండితులు యువనేత పాదయాత్ర విజయవంతం కావాలంటూ ఆశీర్వదించారు. శానంబట్ల గ్రామ ప్రజలు, కార్యకర్తలు భారీ గజమాలతో యువనేతకు ఘన స్వాగతం పలికారు. తనను చూడడానికి వచ్చిన మహిళలను యువనేత ఆప్యాయంగా పలకరించారు. శానంబట్ల గ్రామంలో కొంతమంది డాక్టర్లు సంఘీభావం



తెలిపారు. కోవిడ్ సమయంలో ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా టీడీపీ చేపట్టిన కార్యక్రమాలకు తమకు స్ఫూర్తిదాయకంగా నిలచాయని అన్నారు. శానంబట్ల ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులను కలిసిన లోకేష్ వారితో కొద్దిసేపు ముచ్చటించారు. బాగా చదువుకొని వృద్ధిలోకి రావాలని చెప్పి ముందుకు సాగారు. పిచ్చినాయుడుపల్లి వద్ద ఎస్సీ కాలనీకి చెందిన ప్రజలు యువనేతకు తమ సమస్యలను వివరించారు. మార్గమధ్యంలో శానంబట్లలో చంద్రగిరి మండల దళితులు లోకేష్ ను కలిసి సమస్యలను విన్నవించారు. తమ భూములను ఇష్టారాజ్యంగా ఆక్రమిస్తున్నారని.





కనీసం శ్మశానాన్ని కూడా వదలడం లేదని వాపోయారు. తొండవాడలో మీసేవ మిత్రులు యువనేతను కలిసి సమస్యలను విన్నవించి, పాదయాత్రకు సంఘీభావం



తెలిపారు. చంద్రగిరిలో ఉత్సాహంగా పాదయాత్ర చేస్తున్న లోకేష్.. పట్టణంలోని ఒక ఇరానీ టీ సెంటర్లో టీ తాగిన లోకేష్, వారితో మాట్లాడి సాదకబాధలు తెలుసుకున్నారు. అందరినీ పలకరిస్తూ, పెద్దల ఆశీస్సులు అందుకుంటూ యువనేత పాదయాత్ర కొనసాగించారు. భవనాల నుంచి హాయ్ చెప్పిన యువతకు అభివాదం చేశారు. గొంగడి వేసుకుని మేకపిల్లని భుజాన ఎత్తుకుని చిరునవ్వులు చిందించారు. చిన్నారులకు చాక్లెట్లు ఇచ్చి చిరునవ్వులు చిందిస్తూ ముందుకుసాగారు. ఐతేపల్లిలో యువనేతను స్వాగతిస్తూ బాణాసంచా కాల్పులతో యువకులు హోరెత్తించారు.



చైతన్యరథం

https://www.telugudesam.org/

టీడీపీ అభ్యర్థి డా.వేపాడ చిరంజీవిరావును గెలిపించుకోవడమే ధ్యేయం. పట్టుభద్రులందరూ పట్టుదలతో మొదటి (1) ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలి.

- కోండ్రు మురళి, మాజీ మంత్రి



# పట్టుభద్రులారా.. పట్టుదలతో ఓటు వేసి గెలిపించండి





ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ డా. వేపాడ చిరంజీవికి పట్టుభద్రులందరూ పట్టుదలతో ఓటు వేసి గెలిపించాలని టెక్కలి నియోజకవర్గం కేంద్రంలో రాష్ట్ర టిడిపి అధ్యక్షులు, టెక్కలి ఎమ్మెల్యే అధ్యక్షతన పరిచయ వేదికను ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా నియోజకవర్గం పట్టభద్రులందరినీ అభ్యర్థిని పరిచయం చేస్తూ అభ్యర్థులు తమ ప్రాధాన్యత ఓటును "1" గా వేసి టిడిపి బలపరిచిన అభ్యర్థికి వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించమని కోరారు. వారితో పాటు ముఖ్య అతిధులుగా జిల్లా పార్లమెంటు సభ్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు,జిల్లా తెదేపా అధ్యక్షులు కూన రవి కుమార్,ఇచ్ఛాపురం శాసనసభ్యులు బెందాళం అశోక్, పలాస నియోజకవర్గం ఇన్ఛార్జ్ గౌతు శిరీష .జిల్లా, నియోజకవర్గంముఖ్యనాయకులు,యువనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిరంజీవిరావును గెలిపించడమే ధ్యేయం



టీడీపీ అభ్యర్థి డా.వేపాడ చిరంజీవిరావును గెలిపించు కోవడమే ధ్యేయంగా ముందుకు సాగాలని నాయకులతో సమావేశం జరిగింది. విశాఖ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల గూర్చి ప్రణాళిక రూపొందించారు. ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు ఆధ్వర్యంలో మాజీ మంత్రి నిమ్మకాయల చిన్న రాజప్ప,మాజీ శాసన సభ్యులు బూరుగుపల్లి శేషా రావు పర్యవేక్షణలో ఉత్తరాంధ్ర పట భద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి విశాఖపట్నం తూర్పు నియోజకవర్గ, క్లస్టర్లు, రాష్ట్ర, జిల్లా నాయకులు, కార్పొరే టర్లు, యూనిట్ ఇన్ఛార్జెస్, సెక్షన్ ఇన్ఛార్జులు, అనుబంధ సంఘాల నాయకులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలతో పాల్గొన్నారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి
crnews.tdp@gmail.com



ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ ఎన్నికలకు సాలూరు నియోజకవర్గం పరిశీలకులుగా బంజుదేవ్ వెల్లడం జరిగింది.టిడిపి ఇంచార్జి సంధ్యరాణి మాజీ ఎమ్మెల్యే బంజుదేవ్ మండల పార్టీ అధ్యక్షులు క్లస్టర్ ఇంచార్జిలుతో సమావేశం జరిగింది.

## వేపాడ చిరంజీవిరావుకు ఓటు వేయండి



విశాఖపట్నం పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు సూచనల మేరకు ఎమ్మెల్సీ ఎలక్షన్ కోసం పట్టభద్రుల ఓటర్ జాబితాను తీసుకుని 61వ వార్డులో ప్రతీ ఒక్క బూత్ కన్వీనర్‌తో 131,137,138,135,117 బూత్‌లకు వెళ్లి ప్రతి ఒక్క ఓటర్‌ను కలిసి ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవికి ఓటు వేయమని అడిగారు. ఈ కార్యక్రమం లో మజ్జి సోమేష్ సర్వసిద్ధి శ్రీలక్ష్మి, ఆనంద్ సతీష్ తరుణ్ శివకుమార్ నూకరాజు ఆయ బూత్ కన్వీనర్‌లు పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ ఎన్నికల్లో దిశానిర్దేశం : గొల్లపల్లి

టిడిపి తరపున ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేయుచున్న డాక్టర్ వేపాడ చిరంజీవి రావు గెలుపునకు ప్రతీ ఒక్కరూ కృషి చెయ్యాలని మాజీమంత్రి గొల్లపల్లి అన్నారు. చోడవరం టిడిపి కార్యక్రమంలో నియోజకవర్గ టిడిపి నాయకులతో మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు సమావేశమై పట్టభద్రుల ఎన్నికల్లో ఏవిధంగా ముందుకు వెళ్ళాలని చర్చించి దిశా నిర్దేశం చేశారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ప్రచారంలో పాల్గొన్న బండారు



శ్రీకాకుళం జిల్లా నరసన్నపేటలో జరిగిన ఎన్నికల ప్రచారంలో ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ పరిశీలకునిగా నియమించిన కొత్తపేట నియోజకవర్గ టిడిపి ఇంఛార్జ్ బండారు సత్యానంద రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చి ప్రజలను,అసమర్థ పాలనతో రాష్ట్రాన్ని అప్పులలో ముంచిన జగన్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పేలా చదువుకున్న పట్టభద్రులంతా ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి డాక్టర్ వేపాడ చిరంజీవికి తమ అమూల్యమైన ఓటు వేసి గెలిపించి రాష్ట్ర బాగు కోసం తమ పాత్రను ప్రజలకు తెలియజేయాలని కోరారు.స్థానిక టిడిపి ఇంఛార్జ్ బగ్గు రమణమూర్తితో కలసి పాల్గొన్న ఈ కార్యక్రమంలో ప్రస్తుతం రాష్ట్ర పరిస్థితుల దృశ్యా రాష్ట్రాన్ని కాపాడటానికి పట్టభద్రులంతా విజ్ఞతతో ఆలోచించి వైసీపీ పార్టీకి వ్యతిరేకంగా ఓటు వేసి సాధారణ ప్రజలకు సైతం ఊతం ఇచ్చి శ్రీకాకుళం నుండే జగన్ ప్రభుత్వ పతనానికి శ్రీకారం చుట్టాలని ఈ సందర్భంగా సత్యానందరావు పట్టభద్రులను కోరాను.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి అభ్యర్థి చిరంజీవిరావును గెలిపించాలి : కోరాడ రాజబాబు

భీమిలి నియోజకవర్గ పరిధి పద్మనాభం మండలంలో ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా అయినాడ, జీతాలవలసలో ఓటర్ల ఇంటికి వెళ్లి టిడిపి అభ్యర్థి వేపాడ చిరంజీవిరావుని గెలిపించాలని భీమిలి నియోజకవర్గం టిడిపి ఇన్ఛార్జ్ , రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కోరాడ రాజబాబు కోరారు. అయినాడలో 30 మంది ఓటర్లను జీతలవలసలో 15 మంది ఓటర్లను కలిసి వారి



మొదటి ప్రాధాన్యత ఓటు ఒకటవ నెంబర్ మీద వేసి గెలిపించాలని అభ్యర్థించారు. వారితో పాటు పద్మనాభం మండలం క్లస్టర్ ఇంచార్జ్, క్లస్టర్ ఇంచార్జ్ , రాష్ట్ర వాణిజ్య విభాగ ఉపాధ్యక్షులు రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు తదితర ముఖ్య నాయకులు పాల్గొనడం జరిగింది.

చైతన్యరథం
https://www.telugudesam.org/

టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డికి తమ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలి. టిడిపి అభ్యర్థికి ఓటు వేసి గెలిపిస్తే యువతకు ఉపాధి దొరుకుతుంది.

– భూమా అఖిలప్రియ,మాజీ మంత్రి



# కొత్త పరిశ్రమలు, ఉద్యోగవకాశాలు రావాలన్న టిడిపి అభ్యర్థిని గెలిపించుకుందాం : వై నాగేశ్వరరావు



పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి విజయాన్ని అకాంక్షిస్తూ ఎన్నికల ప్రచారంను విస్తృతంగా జరిపి గ్రామాలలో, పట్టణాలలో నిర్వహించి టిడిపి అభ్యర్థి గెలుపుకి ప్రతి ఒక్కరు కృషి చేయాల బిసి సాధికార కమిటీ రాష్ట్ర కన్వీనర్ వై.నాగేశ్వర రావు యాదవ్ అన్నారు. ప్రతి ఒక గ్రాడ్యుయేట్‌ను కలుస్తూ ఎన్నికల ప్రచారంను వేగవంతం చేయాలి.ఈ ప్రభుత్వం చేస్తున్న పనితీరుకు మన ఓటు హక్కుతో ఈ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలి. కళ్యాణదుర్గంలోని టిడిపి కార్యాలయం నందు పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎం.ఎల్.సి అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి విజయా న్ని అకాంక్షిస్తూ కరపత్రాలని విడుదల చేసి , ప్రచారం నిర్వహించడం జరిగినది. ఈ ప్రచార కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ బిసి సాధికార కమిటీ రాష్ట్ర కన్వీనర్ వై.నాగేశ్వర రావు యాదవ, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ నారాయణ, పార్లమెంట్ అధికార ప్రతినిధి రామరాజు, క్లస్టర్ ఇంచార్జ్ మురళి, కులప్ప, భోగేశారు, బ్రాహ్మణ సముద్రం మండల కన్వీనర్ బండ్ల శ్రీరాములు గారు, పట్టణ ప్రధాన కార్యదర్శి గోవిందరాజు, రూరల్ ప్రధాన కార్యదర్శి మల్లికార్జున,జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి ఎరుకల హరి ,ఎంపీటీసి ఓభయ్య మాజీ ఎంపిటిసి రాముడు, టిఎన్ఎస్ఎఫ్ ఉపాధ్యక్షుడు ఎరుకల హరీష్ , చల్లా అనుదీప్,అక్బర్ వలి, చంద్రశేఖం,పూజారి శివ,కళ్యాణ్ దుర్గం టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

# రాంగోపాల్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి



టిడిపి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని టిడిపి మండల అధ్యక్షులు ఎం భానుగోపాల్ రాజు పేర్కొన్నారు. మండలంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలపై తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి విస్తృతంగా ప్రచారం నిర్వహించడం జరిగింది. గ్రాడ్యుయేట్ ఓటర్లకు కర పత్రాలను పంపిణీ చేస్తూ, కూడలిలో వాల్ పోస్టర్లను అతికిస్తూ ప్రచారం నిర్వహించడం జరిగింది. పట్టభద్రులను కలిసి తమ అమూల్యమైన ఓటును రాంగోపాల్ రెడ్డి పేరు పక్కన ఒకటి అన్న అంకె మాత్రం రాయాలని తెలియజేశారు .

## ఎన్నికల ప్రచారంలో భూమా అఖిలప్రియ



ఆళ్లగడ్డ పట్టణంలోని 11వ వార్డులో ఎలక్షన్ ప్రచారం చేపట్టిన మాజీ మంత్రి భూమా అఖిలప్రియ క్లస్టర్ ఇంచార్జ్ హుస్సేన్ భాష, 11వ వార్డు కౌన్సిలర్ పసల భారతి, నంద్యాల పార్లమెంట్ ఆఫీసర్ స్పోర్ట్స్ బంగారు రాము యాదవ్, యూనిట్ ఇన్చార్జి చింతకుంట్ల శేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల విస్తృత ప్రచారంలో అమీర్‌బాబు

కడప నగరంలోని లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ రిజనల్ ఆఫీసు, రైల్వే స్టేషన్ రోడ్డు లోని ఎల్ఐసి డివిజనల్ ఆఫీసు యందు, యూనియన్ బ్యాంకు ఉద్యోగస్తులకు ఎమ్మెల్సీ ఎన్నికలలో భాగంగా పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల తెలుగుదేశం పార్టీ బలపరుస్తున్న భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వి.ఎస్.అమీర్ బాబు ప్రచారం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వ హయాంలో జగన్మోహన్ రెడ్డి యువతకు చేసింది శూన్యమని, వారిని నమ్మించి నట్టేట ముంచాడని, యువతకు ఉపాధి లేదని, ప్రతి సంవత్సరం జాబు కాలండర్ ఇస్తానని నిరుద్యోగ భృతి వారికి దూరం చేశాడని ఒకే ఒక్క ఛాన్స్ అని జగన్మోహన్ రెడ్డి ని నమ్మి నిరుద్యోగులు,



ఉద్యోగస్తులు మోసపోయారని వారిలో మంచి స్పంధన వస్తుదని రాబోయే రోజులలో తప్పకుండా టిడిపి అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి గెలుపుకు మొదటి ప్రాధాన్యత ఓటును 1అంకే వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అమీర్ బాబు కోరారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం



అనంతపురం అర్బన్ మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి ఆదేశాలు మేరకు, నగర అధ్యక్షుడు మారుతి కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో క్లస్టర్లో పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రామ్ గోపాల్ రెడ్డికి ప్రచారం చేస్తున్నటు వంటి టిడిపి నాయకులు ఏరియా ఇన్చార్జులు బాబావలి, గౌసియా, శ్రీనివాసులు, బెస్త శంకర్ ,కొండ, వినయ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించండి



పట్టభద్రుల పశ్చిమ రాయలసీమ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించవలసిందిగా కోరడమైనది. నార్పల మండలం రాష్ట్ర కార్యదర్శి, ద్విసభ్య కమిటీ సభ్యులు ఆలం నరసానాయుడు ఆదేశాల మేరకు కేసేపల్లి గ్రామంలో పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భూమి రెడ్డి రాంగోపాల్ రెడ్డి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఇంటింటికి తిరిగి ప్రచారం చేస్తున్నా మండల నాయకులు, స్థానిక నాయకులు కార్యకర్తలు. ఈ కార్యక్రమం లో కన్వీనర్ ఎర్రి నాగప్ప, మాజీ కన్వీనర్ చంద్రమోహన్,క్లస్టర్ ఇంచార్జి లక్ష్మి నారాయణ, యూనిట్ ఇంచార్జి నాగేంద్ర, బూత్ కన్వీనర్ చంద్రశేఖర్, అశోక్, శ్రీరాములు.శంకరయ్య, పెద్దన్న, నల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థి రాంగోపాల్‌రెడ్డిని గెలిపించాలి



పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మన అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డిని గెలిపించుకొనుట ఒక ప్రణాళిక ప్రకారం డోన్ నియోజకవర్గంలో షెడ్యూల్ వేసుకొని ప్రచారం నిర్వహించాలని డోన్ నియోజకవర్గ టిడిపి అభ్యర్థి ధర్మవరం సుబ్బారెడ్డి అన్నారు. ఆయన మాట్లాడుతూ క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జుల వారి అప్పగించిన బాధ్యతలను చేయాలని, వైసిపి ప్రభుత్వం చేస్తున్న దుర్మార్గమైన పాలనను పట్టభద్రులకు వివరిస్తూ టిడిపి బలపరిచిన అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డిని తప్పక గెలిపించుకోవాలని అన్నారు.

అమరావతి

చైతన్యరథం

https://www.telugudesam.org/



దళితుల ఓట్లతో గద్దెనెక్కిన జగన్ దళితులపైనే దాడులు చేస్తున్నారు. దాడులకు పాల్పడుతున్న వారిని వెనకే సుకు వస్తున్నారు. జగన్ కు దళితులు బుద్ధి చెప్పేరోజులు దగ్గరలోనే ఉన్నాయి. - తెనాలి శ్రావణ్‌కుమార్, టీడీపీ జిల్లా అధ్యక్షుడు

# టిడిపి నేతలపై కేసులు పెట్టడం దారుణం



తెలుగుదేశం పార్టీ నేతలను టార్గెట్ చేసి వారిపై కేసులు పెడుతున్నారని మాజీ మంత్రి, తేదేపా బీసీ విభాగం అధ్యక్షులు కొల్లు రవీంద్ర ఆవేదన వ్యక్తం చేశారు. కృష్ణాజిల్లా గన్నవరం తెలుగుదేశం పార్టీ కార్యాలయం ధ్వంసం ఘటనలో అరెస్టై రాజమండ్రి సెంట్రల్ జైల్లో ఉన్న టిడిపి నాయకులను సోమవారం శాసన మండలి మాజీ డిప్యూటీ చైర్మన్, టిడిపి నేత రెడ్డి సుబ్రమ్మణ్యంతో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వా హక కార్యదర్శి ఆదిరెడ్డి వాసుతో కలిసి ఆయన పరామర్శించారు. దాడి చేసిన వైసిపి గుండాలపై కేసులు పెట్టకుండా బాధితులైన టిడిపి నాయకులపై కేసులు కట్టడం దారుణమని కొల్లు రవీంద్ర వాపో యారు. సెంట్రల్ జైల్లో ఉన్న టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభితో పాటు పలువురు టిడిపి నేతలను పరామర్శించడానికి వస్తే తమను రెండు గంటలసేపు అధికారులు వెయిట్ చేయించారన్నారు. కావాలనే తమను రెండు గంటల పాటు పరామర్శిం చకుండా నిలిపివేశారని చెప్పారు. అటు టిడిపి నేతలపై ఉద్దేశపూర్వకంగా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేశారన్నారు. బెయిల్ రాకుండా చేయడానికి 307 కేసును బనాయించారని ఆవేదన వ్యక్తం చేశారు.

# అన్న క్యాంటీన్ రద్దు చేసి పేదల పొట్ట కొట్టిన జగన్



టీడీపీ హయాంలో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్లు పేదల ఆకలి తీర్చేవని, ఇప్పుడు అవి లేకపోవడంతో పేదలు ఇబ్బంది పడుతున్నారని జలవనరు శాఖ మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవినేని ఉమామహేశ్వరరావు స్పష్టం చేసారు. టీడీపీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు స్ఫూర్తితో కేశినేని ఫౌండేషన్ అధినేత కేశినేని శివనాథ్(చిన్ని) సహకారం ద్వారా 3వ రోజు కొండపల్లి మున్సిపాలిటీలో మొబైల్ అన్న క్యాంటీ న్‌ను 227వ రోజు మైలరంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. టీడీపీ హయాంలో రాష్ట్రవ్యాప్తంగా అన్నక్యాంటీన్ల ను ఏర్పాటు చేసి లక్షలాది మందికి మూడు పూటలా కడుపు నింపగా వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత వాటిని మూసివేసి పేదల కడుపు కొట్టారని విమర్శించారు. జగన్ పా లనంతా దోపిడీ, దుర్మార్గం, దౌర్జన్యం, అక్రమాలకే ప రిమితమయ్యాయని మండిపడ్డారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబును సీఎంను చేయాలన్నారు.

# ప్రశాంతమైన పల్నాడు పల్లెల్లో పులివెందుల సంస్కృతి



ప్రశాంతమైన పల్నాడు పల్లెల్లో వైసీపీ నాయకులు పులివెందుల సంస్కృతిని అమలు చేస్తున్నారు. పల్నాడు జిల్లాలో వరుస దాడులతో వైసీపీ గుండాలు రెచ్చిపోతుంటే పోలీసులు నిద్రపోతున్నారా? అని నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ డాక్టర్ చదలవాడ అరవిందబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. పల్నాడులో వైసీపీ గూండాలు సృష్టిస్తున్న విధ్వంసం పై పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన స్పందన కార్యక్రమంలో నాయకులతో కలసి చదలవాడ అరవింద బాబు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రశాంతమైన పల్నాడు పల్లెల్లో పులివెందుల తరహా హత్య రాజకీయాలతో 2024 ఎన్నికల నాటికి ప్రత్యర్థులు లేకుండా చేయాలని వైసీపీ గుండాలు పథక రచన చేస్తున్నారని విమర్శించారు.ఈ పథక రచనలో భాగంగానే రొంపిచర్ల మండలంలో బలమైన టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు వెన్నా బాలకోటిరెడ్డిని ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి హత్య చేయించారన్నారు.

# అరాచక ప్రభుత్వంపై ప్రజలు యుద్ధం ప్రకటించాలి



రాష్ట్రంలో అభివృద్ధి నిరోధక అరాచక ప్రభుత్వం ఓటమికి ప్రజలు ప్రభుత్వం పై యుద్ధం చేయాల్సిన సమయం ఆసన్నమైందని సత్తెనపల్లి మాజీ ఎమ్మెల్యే వై వి ఆంజనేయులు పిలుపు నిచ్చారు. ఆదివారం సత్తెనపల్లి రూరల్ మండలం డి డి పాలెం గ్రామంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో పార్టీ శ్రేణులతో కలిసి పాల్గొన్నారు. గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ వైకాపా ప్రభుత్వం చేస్తున్న అరాచకాలు,ఇబ్బందులు వివరిస్తూ ప్రజా సమస్యలు తెలుసుకుంటూ ఉత్సాహంగా వీధి వీధి తిరిగారు. అధికారంలోకి రాలేమనేది వారికీ స్పష్టంగా అర్థమైందన్నారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com



## జగ్గయ్యపేటలో 'అన్న క్యాంటీన్'

జగ్గయ్యపేట పట్టణంలో టిడిపి జాతీయ కోశాధికారి. జగ్గయ్యపేట నియోజక వర్గ టిడిపి ఇంచార్జ్ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య అధ్వర్యంలో నిర్విరామంగా కొనసాగుతున్న జగ్గయ్యపేట అన్నా క్యాంటీన్. నియోజకవర్గం పరిధిలో 643 మందికి అన్న క్యాంటీన్‌లో ఆహారం పంపిణీ చేశారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని మేక వెంకటేశ్వర్లు ,మైనేని రాధ , గట్టిడి ప్రసాద్ , కానూరి కిషోర్ , రావూరి శ్రీను,పద్మనాభుని కుటుంబరావు, దుగ్గిరాల మహేష్, సాదినేని బుజ్జి, కేళి నాగేశ్వరరావు, మారేపల్లి శౌరి అధ్వర్యంలో ప్రారంభించారు.



## టిడిపి నాయకులకు పరామర్శ

గన్నవరంలో జరిగిన రౌడీల దాడిలో అక్రమంగా కేసులో ఉన్న రాష్ట్ర తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి మోనుపూడి సాయికళ్యాణి, మచిలీపట్నం పార్లమెంట్ అధికార ప్రతినిధి గండిపూడి నితీష్, తెలుగు యువత జిస్టి శేషు, తెలుగు యువత సందీప్ చౌదరి, ఐటిడీపీ గన్నవరం అధ్యక్షులు లావు వంశీకృష్ణ, విజయవాడ మండల ప్రధాన కార్యదర్శి కోనేరు సందీప్, రాష్ట్ర వాణిజ్య విభాగంతెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గూడవల్లి నరేష్, మచిలీపట్నం పార్లమెంటు ఉపాధ్యక్షులు విజయవాడ రూరల్ గుజ్జర్లపూడి బాబురావు వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పిన కొనకళ్ల నారాయణరావు, బచ్చుల అర్జునుడు కుమారుడు బచ్చుల సుబ్రహ్మణ్యం.

## బాధితుడికి జూలకంటి పరామర్శ



గూండాల దాడిలో గాయపడి నరసరావుపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పల్నాడు జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గోరంట్ల నాగేశ్వరావుని పరామర్శించిన మాచర్ల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ జూలకంటి బ్రహ్మానందరెడ్డి.

దక్షిణ కోస్తా

చైతన్యరథం

https://www.telugudesam.org/



రాష్ట్రం బాగుపడాలన్న, బిడ్డల భవిష్యత్తు బాగుండాలన్న, రాష్ట్రం సస్యశ్యామలంగా ఉండాలన్న, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు రావాలన్న టిడిపిని గెలిపించాలి.

- దివి శివరాం, కందుకూరు మాజీ ఎమ్మెల్యే

# టిడిపి అభ్యర్థి శ్రీకాంత్‌కు ఓటు వేసి గెలిపించండి : సోమిరెడ్డి



వైసీపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉన్న పట్టభద్రులందరూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థిగా బలపరిచిన కంచర్ల శ్రీకాంత్‌కు ఓటు వేసి గెలిపించడం ఖాయమని మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డి అన్నారు. కందుకూరు మాజీ ఎమ్మెల్యే దివి శివరాం మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలు, ప్రజా వ్యతిరేక విధానాలను క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసు కెళ్లాలని, రాష్ట్ర అభివృద్ధి నిరోధకుడిగా, పరిపాలన చేస్తున్న జగన్మోహన్ రెడ్డి ప్రభు త్వానికి ఓటు హక్కుతో ప్రజలే అంత మొందించాలని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రజలందరూ ఏకమై దుర్మార్గపు పరి పాలనను అంతమొందించి టీడీపీని గెలిపించుకోవాలని ఆయన కోరారు. వెంకటాచలంలోని టీడీపీ కార్యాలయంలో సోమవారం టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆదేశానుసారం టీడీపీ మండల అధ్యక్షులు గుమ్మడి రాజా యాదవ్ ఆధ్వర్యంలో యూనిట్, క్లస్టర్ ఇంచార్జిలు, బూత్ కన్వీనర్లు, గ్రామ, మండల స్థాయి నాయ కులు, అనుబంధ సంఘాల నాయకులతో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు, ఓటర్ లిస్ట్ వెరిఫికేషన్ తదితర అంశాలపై నిర్వహిం చిన సమీక్ష సమావేశం లో ముఖ్య అతిథులు గా పాల్గొన్న సర్వేపల్లి నియోజకవర్గ పరిశీలకులు, కందుకూరు మాజీ ఎమ్మెల్యే దివి శివరాం, తెలుగు రైతు విభాగం తిరు పతి పార్లమెంటు జిల్లా అధ్యక్షులు రావూరి రాధాకృష్ణమనాయుడు పాల్గొన్నారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

## నెల్లూరు సిటీలో ఎమ్మెల్సీ ఎన్నికలపై అవగాహన సదస్సు



నెల్లూరు రూరల్ నియోజకర్గం తెలుగుదేశం పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో, నెల్లూరు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్. కంచర్ల శ్రీకాంత్ సమావేశానికి హాజరయ్యారు. సమావేశంలో మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి , జిల్లా అధ్యక్షుడు అజీజ్, సీనియర్ నేత కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి,జిల్లా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కోఆర్డినేటర్ దామచర్ల సత్య, పెందుర్తి వెంకటేష్ నెల్లూరు సిటీ ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు,మరియు ఇతర ముఖ్యనేతలు, అదేవిధంగా పెద్ద సంఖ్యలో నెల్లూరు సిటీ నియోజకవర్గ కార్యకర్తలు హాజరయ్యారు. వారంతా కంచర్ల శ్రీకాంత్ గారిని మంచి మెజారిటీ తో గెలిపించి మండలికి పంపించాలని పిలుపునిచ్చారు.



రాష్ట్రంలో జరగబోవు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ టిడిపిఅభ్యర్థిగా కంచర్ల శ్రీకాంత్ గారిని గెలిపించాలని మదనపల్లి టౌన్ ప్రశాంత్ నగర్ వార్డులో ప్రచారం చేస్తున్న పట్టణా ధ్యక్షుడు భవానీ ప్రసాద్ నియోజక వర్గ జనరల్ సెక్రెటరీ తాజ్ భాషా , మైనార్టీ అధ్యక్షుడు నిసార్ అహ్మద్, మేకల రెడ్డి శేఖర్, సుధా, మస్తా చరణ తదితరులు పాల్గొన్నారు.



తిరుపతి నగరంలో ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ ప్లాటినం జూబ్లీ మహాసభలకు ముఖ్యఅతిథిగా హాజరైన తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్. కంచర్ల శ్రీకాంత్

# రాక్షస పాలనకు చరమగీతం పాడేందుకు సిద్ధం : కొమ్మి లక్ష్మినాయుడు

రాష్ట్రంలో జరుగుతున్న ఈ రాక్షస పాలనకు చరమగీతం పాడేందుకు స్థానిక సంస్థల ఎన్నికల రూపంలో సరైన అవకాశం దొరికిందని.పట్టభద్రులు అందరూ కూడా తమ ఓటుహక్కుతో తగిన గుణపాఠం చెప్పి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్‌కి ఈ నియోజకవర్గం నుంది అత్యధిక ఓట్లు వేసి టిడిపి గెలుపులో భాగస్వామ్యం కావాలని కొమ్మి లక్ష్మయ్య నాయుడు కోరారు. ప్రకాశం జిల్లా కనిగిరి నియోజకవర్గం టిడిపి ఇంచార్జి కార్యాలయంలో స్థానికసంస్థల ఎన్నికలలో తీసుకోవాల్సిన చర్యలు,టిడిపి అభ్యర్థిని తెలిపించుకునే దిశగా చేపట్టవలసిన కార్యక్రమాల గురించి నియోజకవర్గ టిడిపి నాయకులు, కార్య కర్తల సమావేశంలో పాల్గొన్న స్థానికసంస్థల ఎన్నికల కనిగిరి



నియోజకవర్గ పరిశీలకులు, నెల్లూరు జిల్లా ఆత్మకూరు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కొమ్మి లక్ష్మయ్య నాయుడు .కనిగిరి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు డా.ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పాల్గొన్నారు.

## కంచర్ల శ్రీకాంత్‌కు మద్దతు తెలిపిన ప్రొఫెషనల్ ఫోరం



గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఒంగోలులో జరిగిన సమావేశంలో తెలుగుదేశం పార్టీ బలపరిచిన తూర్పు రాయలసీమ పట్టభద్రుల అభ్యర్థి డాక్టర్ కంచర్ల శ్రీకాంత్‌కి మద్దతు తెలిపిన ఆంధ్రప్రదేశ్ ప్రొఫెషనల్ ఫోరం. ఈ కార్యక్రమంలో మేధావులు,విద్యావంతులు పాల్గొన్నారు. మార్చి 13న జరిగే గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో కంచర్ల శ్రీకాంత్‌ని గెలిపించాలని ఫోరం సభ్యులు తీర్మానం చేశారు.



మార్కాపురం మండలం యూనిట్ 7 లో భూపతిపల్లి పంచాయతీ, బొందలపాడు మొత్తం 111 గ్రాడ్యుయేట్ ఓట్లు ఉండగా వారిని కలసి ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టరు కంచర్ల శ్రీకాంత్‌కి మొదటి ప్రాధాన్యత ఓటును వేయాల్సిందిగా మార్కాపురం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు శ్రీ కందుల నారయణ రెడ్డి ఓటర్లకు విజ్ఞప్తి చేయటం జరిగింది.

## సిఎస్ పురంలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'



సి యస్ పురం మండలం, బోయమడుగుల పంచాయతీలో వెంకటయ్య చెరువు, బాలుపల్లి ,బోయమడుగుల బోయమడుగుల ,ఎస్సీ కాలనీ ,పిల్లిపల్లి ,తుంగూడు, దేవకమర్రి గ్రామలలో జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు ఇదేమి కర్మ కార్యక్రమంను తెలుగు దేశం పార్టీ కనిగిరి నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షులు బొమ్మనబోయిన వెంగయ్య ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు ఇనుములా వెంకట రెడ్డి ,కోణంగి వెంకట కొండయ్య ,బంక మాలకొండయ్య ,పునుగుపాటి రవికుమార్ ,మండల పార్టీ సీనియర్ నాయకులు యన్. సి. మాలకొండయ్య, మండల మాజీ అధ్యక్షులు షైక్ అబ్దుల్లా పాల్గొన్నారు.

చైతన్యరథం

https://www.telugudesam.org/



వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగేళ్లు కావస్తున్నా రాష్ట్రంలో అభివృద్ధి శూన్యం. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలను వైసీపీ ప్రభుత్వం వంచనకు గురి చేసింది.
- నంద్యాల పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు గౌరు వెంకటరెడ్డి

## భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డికి మద్దతుగా ప్రచారం



అనంతపురం నగరంలో పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల నియోజకవర్గానికి తెలుగుదేశం పార్టీ బలపరుస్తున్న తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డికి మద్దతుగా అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో పాతూరులోని పవర్ ఆఫీస్‌లో ఉద్యోగస్తులందరినీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డిని మొదటి ప్రాధాన్యతో ఓటు వేసి వేయించి గెలిపించాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శులు బుగ్గయ్య చౌదరి. అర్బన్ బ్యాంక్ చైర్మన్ జే ఎల్ మురళీధర్‌మాజీ కాపు కార్పొరేషన్ డైరెక్టర్ రాయల్ మురళీమోహన్. అర్బన్ బ్యాంక్ వైస్ చైర్మన్ కృష్ణ కుమార్. టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు లక్ష్మీ నరసింహ, కార్బన్ బ్యాంక్ డైరెక్టర్లు వడ్డే మనీ. దేరంగుల వెంకటాద్రి. నందమూరి బాలకృష్ణ ఫ్యాన్స్ అధ్యక్షులు మార్కెట్ శ్రీధర్ సురేష చికెన్ గోపాల .రాయల్ సునీల్.రాయల్ పిఎన్ రాజు తదితరులు ఈ ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు.

## భూమిరెడ్డిని గెలిపించుకుందాం



ప్యాపిలి మండలం. బోంచెరువుపల్లె గ్రామం. బావిపల్లె గ్రామాలలో డోన్ నియోజకవర్గ టిడిపి అభ్యర్థి ధర్మవరం సుబ్బారెడ్డి గారు తెలుగుదేశంపార్టీ నాయకులతో కలసి పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అదేవిధంగా బోంచెరువుపల్లె గ్రామంలో గత కొన్ని రోజులు క్రిందట కరెంటు షాక్ కు గురై మరణించిన బాలక్రిష్ణ కుటుంబ సభ్యులను పరామర్శించారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మన అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి గారికి మొదటి ప్రాధాన్యతగా (1) ఓటు వేసి ఆశీర్వదించాలని అన్నారు. భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి గారిని గెలిపించుకుంటే మనకి మొదటి విజయంగా భావించాలని అన్నారు. ఈ వైసిపి సైకో పాలనలో రాష్ట్రంలో శాంతి లేదని. అరాచక రాజ్యం కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డోన్ నియోజకవర్గ టిడిపి అభ్యర్థి ధర్మవరం సుబ్బారెడ్డి. రాష్ట్ర తెలుగుదేశంపార్టీ కార్యదర్శి వై.నాగేశ్వరావు యాదవ్. వలసల రామకృష్ణ. కాటమయ్య. తదితరులు పాల్గొన్నారు.

## గుంతకల్లులో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం



పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా గుంతకల్లు నియోజకవర్గం ఇందార్జ్.మాజీ శాసన సభ్యులు ఆర్ జితేంద్ర గౌడ్ గుంతకల్లు పట్టణంలోని పలు పాఠశాలు.కళాశాలలో ప్రచారం నిర్వహించి రాబోయే పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డికి మొదటి(1) ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో పవన్ కుమార్ గౌడ్.అనిల్ గౌడ్. కేశప్ప. తలారి మస్తానప్ప.జింకల జగన్నాథ్.ముక్కన్న గారి రామాంజనేయులు.ఫజులు. గిడ్డయ్య.సిమెంట్ నారాయణ.ప్రతాప్ నాయుడు. హనుమంతు.పోతప్ప గారి శీన. వాల్మీకి రాము. నందిశ్వర్.ఫ్రూట్ మస్తాన్. చంద్రయ్య.చికెన్ జగన్. మల్లేష్. కుమార్. సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి వెంటే ముస్లిం మైనారిటీలు



రాష్ట్రంలోని ముస్లిం మైనార్టీలందరూ తెలుగుదేశం పార్టీ వైపు చూస్తున్నారని 2024 సార్వత్రిక ఎన్నికల్లో ముస్లిం మైనార్టీలు తెలుగుదేశం పార్టీకి సంపూర్ణ మద్దతు ఇస్తారని రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే ఆర్ రమేష్ కుమార్ రెడ్డి తెలిపారు. సోమవారం బోనమాల పంచాయితీలో, బోనమాల కస్బా, కనకంట వారి పల్లె .నాగూర్ వాండ్ల పల్లె .గొల్లపల్లె .హరిజనవాడలలో తెలుగుదేశం పార్టీ శ్రేణులతో కలిసి రాష్ట్రానికి ఇదేమి కర్మ.రచ్చబండ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం మైనార్టీలు ఉద్దేశించిన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రతి ఏడాది ముస్లిం మైనార్టీలకు కేటాయించిన బడ్జెట్ పూర్తి స్థాయిలో ఖర్చు చేసిందన్నారు తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు 2015-16 540 కోట్లు 2016 -17 కు 710 కోట్లు 2017- 18 840 కోట్లు 2018-19 1140 కోట్లు రూపాయలు నిధులు కేటాయించిం దన్నారు సంక్షేమ పథకాల ద్వారా అర్హులైన మైనార్టీలకు ఇవ్వడం జరిగిందన్నారు దుల్హన్ పథకం ద్వారా పేద ముస్లిం యువతల వివాహాలకు ఒక్కొక్కరికి 50.000 చెల్లించమన్నారు విదేశీ విద్యోన్నతి పథకం ముస్లిం విద్యార్థులకు నైపుణ్యాలు పెంచేందుకు సిల్క్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా ప్రత్యేక శిక్షణలు ఇవ్వడం జరిగిందన్నారు ఇమాముల కు గౌరవేతనం రంజాన్ నెలలో ముస్లింలకు మైనా ర్టీలకు రంజాన్ తోఫా తో పాటు మైనార్టీ కార్పొరేషన్ ద్వారా అర్హులైన పేదలకు స్వయం ఉపాధి పొందుట కు తక్కువ వడ్డీ శాతంతో రుణాలు అందజేశామన్నారు .

### ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసిన ఈ మెయిల్ ఐడి
crnews.tdp@gmail.com



### గుత్తి పట్టణంలో టిడిపి ప్రచారం

పశ్చిమ రాయలసీమ పట్టభద్ర ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డికి మద్దతుగా గుత్తి పట్టణంలోని శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్. యెస్.యెఫ్.యెస్. స్కూల్. యెస్.ఆర్. డిగ్రీ కళాశాలలో శ్రీ చైతన్య స్కూల్ ఉపాధ్యాయులు లెక్చరర్స్. పట్టభద్రులు కలిసి ఎమ్మెల్సీ అభ్యర్థి రామగోపాల్ రెడ్డికి మద్దతుగా మొదటి ప్రాధాన్యత ఓటును రామ్ గోపాల్ రెడ్డికి వేయాలని అభ్యర్థించారు.



### చెన్నూరులో టిడిపి ప్రచారం

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్త నరసింహారెడ్డి ఆదేశాల మేరకు చెన్నూరు మండలంలో ప్రతి పట్టభద్రుల ఓటరు దగ్గరకు వెళ్లి కరపత్రాన్ని అందించారు. పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల తెలుగుదేశం పార్టీ అభ్యర్థి భూమిరెడ్డి రామ గోపాల్ రెడ్డికి మొదటి (1)ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించవల సినదిగా చెన్నూరు మండల నాయకులు. కార్యకర్తలు ఓటర్లను కోరడం జరిగింది.



### కంచర్ల శ్రీకాంత్‌ని గెలిపిద్దాం..

చిల్లకూరు మండలంలోని ఓడూరు ఎగువ రాజుపాలెం,ఓడురు గ్రామాలలో ఎమ్మెల్సీ అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్‌ని ఎమ్మెల్సీ ఎన్నికలలో గెలిపించాలని కోరుతూ స్థానిక తెలుగుదేశం పార్టీ ఇంఛార్జ్ పాసిం సునీల్ కుమార్ ఆద్వర్యంలో మాజీ ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు స్థానిక నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు.



ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ పుట్టపర్తి నందు పట్టభద్రులతో మాజీ మంత్రి పల్లె రఘునాథ రెడ్డి ప్రచారం..

రాష్ట్రీయం

చైతన్యరథం

https://www.telugudesam.org/

చదువు సంస్కారాన్ని నేర్పాలి తప్ప కళ్లు నెత్తికెక్కకూడదు. ఏ బిసిల ఆత్మగౌరవాన్ని దెబ్బతీశారో వాళ్లే మీకు, మీ ముఖ్యమంత్రికి ఘోరి కట్టే రోజులు దగ్గర్లో ఉన్నాయి చెవిరెడ్డి.

- నారా లోకేశ్, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి



## రాష్ట్రంలో వైసీపీ సెక్షన్లు అమలు చేస్తున్న పోలీసులు



శాంతి భద్రతలను పరిరక్షించాల్సిన పోలీసులే వైసీపీ నేతలతో కలిసి రౌడీలా ప్రదర్శించడం సరికాదని టిడిపి నాయకులు అన్నారు. అనంతపురం జిల్లా, కదిరి పట్టణంలో ఆలయ వీధుల్లో అక్రమణల తొలగింపు వివాదంలో కదిరి పట్టణ సీఐ తమ్మిశెట్టి మధు వ్యవహరించిన తీరు ప్రజాస్వామ్యానికి, పోలీసు వ్యవస్థకు మచ్చ తెచ్చేలా ఉందని, రాష్ట్రంలో పోలీసులు ఐపీసీ సెక్షన్లు కాకుండా వైసీపీ సెక్షన్లను అమలు చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ కేంద్ర మంత్రివర్యులు తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం స్థానిక మండల తహాశీల్దార్ కార్యాలయం నందు మండల డిప్యూటీ తహాశీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్రంలో పోలీసులు రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజాస్వామ్యబద్ధంగా నిరసనగా బైఠాయించిన టిడిపి నేతలపై సీఐ మధు వైసిపి వర్గీయులతో కలిసి హల్ చల్ చేసి మీసం మెలేసి, తొడగొట్టి రెచ్చగొట్టిన వైనం చూస్తుంటే మనం ప్రజాస్వామ్య వ్యవస్థలో ఉన్నామా! లేక రాచరిక రాజ్యంలో ఉన్నామా! అన్న అనుమానం కలుగుతోందన్నారు. మహిళా కౌన్సిలర్ సుధారాణి పట్ల బూతు పురాణంతో పాటు, టిడిపి మైనార్టీ నాయకురాలు ఫర్వీన్ భాను మరికొందరి మహిళలపై విచక్షణ రహితంగా లాటీ చార్జి చేయడం దుర్మార్గమైన చర్య అని ఆవేదన చెందారు. గత పది రోజుల క్రితం దండి మార్చ్ స్ఫూర్తితో, అనపర్తికి కాలినడకన వెళ్లుతున్న చంద్రబాబును ముందుకు వెళ్లకుండా నిరసన కారుల తరహాలో ఖాకీ దుస్తులతో పోలీసులే రోడ్డుపై బైఠాయించడం దేశ చరిత్రలో ఎక్కడ జరగలేదన్నారు. పోలీసులకు రాజ్యాంగం విలువలపై ఏమాత్రం గౌరవం కనిపించడం లేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బనవాసి ఆది నారాయణ రెడ్డి, కదిరికోట ఆదె న్న, మాజీ జిల్లా వక్ఫ్ బోర్డు డైరెక్టర్ జి. అల్తాఫ్, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప్పర (సగర) ఫెడరేషన్ మాజీ డైరెక్టర్ ఉప్పర ఆంజనేయులు, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ మాచాని శివ కుమార్, ఎమ్మిగనూరు మండలం టిడిపి నాయకులు కడివెళ్ళ మాజీ ఎంపీటీసీ పి. బి. లింగన్న, మాచుమాన్ దొడ్డి శ్రీనివాసులు,16 వ వార్డు బెస్త హనుమంతు, టిడిపి పట్టణ యస్.సి.సెల్ నాయకులు దర్జీ మోషన్న, టిడిపి పట్టణ ముస్లిం మైనార్టీ నాయకులు కె.యం.డి.అబ్దుల్ జబ్బార్, గో రా బాషా, మహబూబ్ బాషా, మేటీ వలి భాష, ఆఫ్ఘన్ వలి భాష, సత్తార్ తది తరులు పాల్గొన్నారు.



వైయస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని తక్షణమే అరెస్ట్ చేయాలని తెలుగుదేశం కాకినాడ సిటీ అధ్యక్షుడు వీరు డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలోవైయస్ వివేకానంద రెడ్డి హత్య ఘటనపై జగనాసుర రక్త చరిత్ర బుక్ లెట్లు ఆవిష్కరించారు.

## వైసీపీ పాలనలో రాష్ట్రం అధోగతి



పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ. బలపరచిన ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డిని గెలిపించాలని టీడీపీ మండల అధ్యక్షుడు మల్లికార్జున కోరారు. ఎమ్మిగనూరు పరిధిలో పార్లపల్లి గ్రామంలో గ్రామకమిటీ ఆధ్వర్యంలో పట్ట భద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ టీడీపీ నాయకులు భీమరాయుడు, చంద్రశేఖర్, కబాల, నాగరాజు, సోమేశు, హనుంతులు పాల్గొన్నారు.

## తెలుగుదేశంలో చేరిన వైసిపి నాయకులు



విజయపురం మండలం కోసల్నగరం గ్రామ పంచాయితీ నందు వైసిపి నాయకులు తెలుగుదేశం పార్టీలోకి చేరారు. టిడిపి నాగిని నియోజకవర్గ ఇన్‌చార్జీ గాలి భాను ప్రకాష్ కోసల నగర గ్రామపంచాయతీ వైసిపి నాయకులు తెలుగుదేశం పార్టీలోకి కండువా వేసి ఆహ్వానించారు. ఆయన మాట్లాడుతూ అందరూ కలిసికట్టుగా పనిచేసి 2024 లో టిడిపి అధికారులకు తీసుకురావాలని ప్రజలకు సూచించారు.

## పెరిగిన ధరలతో పేద కుటుంబాలకు తీవ్ర ఇబ్బందులు

ప్రకాశం జిల్లా గిద్దలూరు నగర పంచాయతీ పరిధిలోని నాలుగో వార్డులో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. టిడిపి ఇన్చార్జ్ అశోక్ రెడ్డి ఆదేశాల మేరకు ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుత ప్రభుత్వ హయాంలో పెరిగిన ధరలతో పేద కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని అన్నారు. 2024 ఎన్నికలలో టిడిపి తప్పక గెలుస్తుం దని మళ్లీ పేదలకు మంచి రోజులు వస్తుందని టిడిపి నాయకులు అన్నారు. కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్లస్టర్ ఇన్చార్జి ఆధ్వర్యంలో సమావేశం

నాగులుప్పలపాడు మండలం అమ్మనబ్రోలు తెలుగుదేశం పార్టీ ఆఫీసు నందు తూర్పు రాయలసీమ పట్టభద్రుల అభ్యర్థి డా కంచర్ల శ్రీకాంత్‌ని గెలిపించాలని క్లస్టర్ ఇన్చార్జి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. క్లస్టర్ ఇన్చార్జి ఈదర వెంకట కృష్ణారావు ఆధ్వర్యంలో నలుగురు యూనిట్ ఇన్చార్జీలు మరియు నాయకులుతో ఎమ్మెల్సీ ఎన్నికల విషయమై చర్చించారు. ఈ కార్యక్రమానికి మండల అధ్యక్షులు తేళ్ల మనోజ్ కుమార్ పాల్గొన్నారు. స్టిక్కర్స్ మరియు ఓటర్ లిస్ట్ పంపిణీ చేశారు.

## పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి కృషి



పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి డాక్టర్ చిరంజీవిరావు కృషి చేస్తారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి కరణం శివరామకృష్ణ అన్నారు. సోమవారం దత్తరాజేరు మండలంలోని పోరలి గ్రామంలో తెలుగుదేశం పార్టీ బలపరిచిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి చిరంజీవికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిరంజీవికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపిస్తే శాసనమండలిలో పట్టభద్రుల సమస్యలపై పోరాటం చేసి వారి సమస్యలను తీరుస్తారని తెలిపారు. కార్యక్రమంలో పోరలి గ్రామ మాజీ సర్పంచ్, దత్తిరాజేరు మండల టీడిపి ప్రధాన కార్యదర్శి మిత్తిరెడ్డి ఈశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షుడు చప్ప చంద్రశేఖర్, లెంక దిన్నంనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## జగన్ పాలనలో షెడ్యూల్ కులాల పథకాలు నిర్వీర్యం



గత 4 సంవత్సరాలుగా రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ పథకాలు నిర్వీర్యం అయ్యాయని కేవలం నవరత్నాల పేరుతో షెడ్యూల్ కులాల ఆర్థిక పరిస్థితిని దిగజార్చారని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు కొండారెడ్డి వరప్రసాద్ చెప్పారు. పాలకొల్లు టిడిపి కార్యాలయంలో సోమవారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. టిడిపి హయాంలో ఏటా 20 వేల కోట్ల రూపాయులుతో వివిధ పథకాలు ఇచ్చే వారిని వ్యక్తిగత పథకాలు ఎంతో ఉపయోగపడేవని జగన్ అన్నింటిని నిర్వీర్యం చేశారని చెప్పారు. రాష్ట్ర ఎస్టీ టిడిపి అధ్యక్షులు శివాల దొన్నుదొర మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగం ప్రకారం ఎస్టీ లకు 6 శాతం నిధులు ఖర్చు చేయవలసి ఉన్న ఖర్చు చేయడం లేదని చెప్పారు.

# సంపాదకీయం

పార్టీ పాటలు

https://www.telugudesam.org/

ఆ సంవత్సరం ఈ రోజు

1947



దిగ్విజయ సింగ్ జన్మదినం. ఎంపీగా, మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రిగా పనిచేశారు. కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరిగా పనిచేశారు.

**మన చంద్రన్న**

అభివృద్ధి, సంక్షేమ విజనరీ



అన్న గారి కేబినెట్

1994 లో

రెవెన్యూ మరియు

ఆర్థిక శాఖా మంత్రిగా

పదవీ బాధ్యతలు

నిర్వహించారు

మన చంద్రన్న

- టి.డి. జనార్ధన్

మంగళవారం, 28 ఫిబ్రవరి 2023

1923 100 2023

పుట్టినరోజు

ఎన్ టి రామారావు



యుగపురుషుడు

శ్రీకృష్ణుని పాత్ర 17 సార్లు పోషించి

ఆంధ్రులకు "శ్రీకృష్ణుడు అంటే ఎన్.టి.ఆర్."

అనిపించేలా పాత్రకు

ప్రాణం పోసిన ఏకైక నటుడు

యుగపురుషుడు ఎన్.టి.ఆర్.

– టి.డి.జనార్ధన్

శతవసంతాల యుగపురుషునికి నీరాజనం

## సొమ్ము జనంది సోకు 'జగన్'ది

సీఎం జగన్‌కు ఎక్కడ లేని ప్రచార దాహం పట్టుకుంది. దీనికోసం ఆయన ప్రజాధనాన్ని విచ్చలవిడిగా ఖర్చు చేస్తూ అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారు. వైసీపీ సర్కార్ పత్రికలకు ప్రకటనల రూపంలో కోట్లు గుమ్మరిస్తూ ప్రచార దాహార్తిని తీర్చుకుంటున్నారు. రాజుల సొమ్ము రాళ్లపాలు అన్నట్టు ప్రభుత్వ సొమ్ము ప్రకటనల పాలైనట్టుగా తయారైంది. ఈ వ్యవహారం రోజు రోజుకు శృతిమించుతుంది. ఒకే పథకానికి పదేపదే ప్రకటన ఇస్తూ కోట్ల రూపాయల ప్రజల సొమ్మును దుబారా చేస్తున్నారు. సీఎం జగన్ బటన్ నొక్కినప్పుడల్లా సొంతం మీడియాకు, అనుకూల పత్రికలకు పంట పండుతోంది. వైఎస్ఆర్ నేస్తం పేరుతో జరిగిన ప్రహసనం దీనికి చక్కటి ఉదాహరణ చెప్పుకోవచ్చు. వైయస్సార్ లా నేస్తం పేరుతో జగన్ సర్కార్ జూనియర్ లాయర్లకు స్టయిఫండ్ ఇస్తోంది. 2,001 మంది లాయర్ లబ్ధిదారులకు కోటి 55 వేల రూపాయలు జగన్ విడుదల చేశారు. కానీ దీన్ని ప్రచారం నిమిత్తం ప్రకటనలు రూపంలో మూడు కోట్ల రూపాయలు ఖర్చు చేసినట్టు విమర్శలు ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. ఈ పథకం కింద వరుసగా నాలుగో సారి నిధులు జమ చేశారు. అయితే ఈ పథకాన్ని ఇప్పుడే ప్రారంభిస్తున్నట్టుగా పెద్ద ఎత్తున ప్రకటనలు ఇచ్చారు. ఏ పథకమైన జగన్ బటన్ నొక్కినప్పుడు పెద్ద ఎత్తున ప్రకటనలు ఇవ్వడం ఆనవాయితీగా మారిపోయింది. సాధారణంగా పథకం ప్రారంభించినప్పుడు ప్రభుత్వం ప్రకటనలు ఇస్తుంటుంది. అయితే కొనసాగింపు పథకాలకు కూడా జగన్ సర్కార్ ఏటా కోట్లాది ప్రజాధనం వినియోగం చేయడం తలెత్తుతున్నాయి. ప్రచారం విషయంలో గతంలో ఎప్పుడు లేని విధంగా జగన్ ప్రభుత్వం ఎన్నో కొత్త పద్ధతులు అవలంబిస్తోంది. అధికారంలోకి రాగానే ప్రభుత్వ కార్యాలయాలకు పార్టీ రంగులు వేయించారు. ప్రచారానకి ఏది అనర్హం కాదంటూ ప్రభుత్వ ఆఫీసులో ఆయన ఫోటోలు పెట్టించారు. రైతు పట్టాదారు పాస్ పుస్తకాలు, ప్రభుత్వ ఆసుపత్రిలో ఓ పీ చీటీలు దేనిని వదలకుండా ప్రచారానికి వాడుకుంటున్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా ఈ విషయాన్ని గమనిస్తోంది. ఇందుకు పార్లమెంట్ సాక్షిగా ఆర్థిక మంత్రి సీతారామన్ అన్న మాటలు ఒక్కసారి గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉంది. ఒక రాష్ట్ర ప్రభుత్వం సమయానికి ఉద్యోగులకు జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితి వచ్చిందని అన్నారు. సదరు ప్రభుత్వం నిధులను భారీగా ప్రకటనలకు ఖర్చు చేయటమే దుస్థితి కారణమని ఆర్థిక మంత్రి అన్నది నేరుగా రాష్ట్రం పేరు ప్రస్తావించకపోయినప్పటికీ అది జగన్ సర్కారుకు ఉద్దేశించి నట్టేనేనని అప్పట్లో అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. ఇలా కోట్ల రూపాయలు ప్రకటనల రూపంలో విచ్చలవిడిగా ఖర్చు చేస్తే ప్రచారం తప్ప ఫలితం ఉండదు. ఆ సొమ్మును సంక్షేమ పథకాలు కేటాయిస్తే ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరుతోంది. కానీ జగన్ కావాల్సింది ప్రజా సంక్షేమం కాదు. ఓట్లు కాబట్టి ఆ ప్రకటనల ద్వారా ఆయన ఈ ఆనవాయితీ మానుకుంటారని ఆశించలేము. సకాలంలో జీతాలు, పెన్షన్లు రాక ఇబ్బంది పడుతున్న వారు లక్షల్లో ఉన్నారు.

## స్టాక్ మార్కెట్‌ను వీడని ఆటుపోట్లు



దృష్టికోణం


చెరుకూరి కుటుంబరావు

ప్రపంచ మార్కెట్లలో నెలకొని ఉన్న బలహీన సెంటిమెంట్లు, భయాందోళన నేపథ్యం. అదాని గ్రూపు షేర్లు మరింతగా పతనం కావడం, అమెరికా ఫెడరల్ బ్యాంక్, ఆర్బీఐ మానిటరీ కమిటీ కఠిన నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉందన్న వార్తల నడుమ వరుసగా మూడు వారాలు పాటు జోరును చూపించిన స్టాక్ మార్కెట్ గత వారాంతంలో రెండు శాతానికి పైగా నష్టాలను చవిచూసింది. వరుసగా ఆరు వారాలపాటు నష్టాల్లో కొనసాగిన నిఫ్టీ షేర్లు గత నెలల్లో కనిష్ట స్థాయికి పడిపోయాయి. సెన్సెక్స్ 1,500 పాయింట్లు దిగజారి 59, 469, అలాగే నిఫ్టీ 478 పాయింట్లు కోల్పోయి 17,466 వద్ద ముగిసింది. గత ఏడాది అక్టోబర్ 17 నుంచి పోల్చుకుంటే ఇంత తక్కువ స్థాయికి చేరుకోవడం ఇదే ప్రథమం. ఈ గందరగోళ పరిస్థితుల మధ్య వారాలపాటు కొనసాగిన జోరు ఆవిరైపోయింది. నిఫ్టీ మిడ్ క్యాప్ సూచీలు 1.8%, స్మాల్ క్యాప్ సుచీలు రెండు శాతం దిగజారటంతో విస్తృత పరిధి కలిగిన రంగంలో షేర్లు కూడా బాగా ఒత్తిడికి గురయ్యాయి. విదేశీ మదుపుదారులు జనవరి నుంచి తమ షేర్లను అమ్ముకోవడం తగ్గినప్పటికీ కానీ పరిస్థితి తారు మారై గతవారం వారాంతంలోగా రూ.31,300 కోట్ల రూపాయల విలువైన షేర్లను అమ్మేసుకున్నారు. అమెరికా ఫెడరల్ బ్యాంకు బాండ్లు మంచి లాభాలు గడించడం, డాలర్ మరింతగా బలపడటం వంటి ఆందోళన సర్వత్రా వ్యాపించి ఉన్నాయి. గత నెలలో డాలర్ సూచీలు మూడు శాతం లాభపడితే భారత ఫోరెక్స్ నిలువలు వరుసగా మూడో వారం కూడా తగ్గాయి. ఫిబ్రవరి 17తో ముగిసిన వారాంతంలో 561.261 బిలియన్ అమెరికా డాలర్లుగా ఉన్న నిల్వలు ఆ వారంతో పోల్చుకుంటే 5.681 బిలియన్ డాలర్లకు తగ్గిపోయాయి. ఆదాని గ్రూపులో నెలకొన్న సంక్షోభానికి కారణాలను విశ్లేషించుకోవడం ప్రారంభించడంతో స్టాక్ మార్కెట్లో 61% ర్యాలీ అయి ప్రస్తుత స్థాయి నుంచి 527 శాతానికి చేరుకున్నాయి. భారత ఆర్థిక పురోగతి చాలా క్లిష్టంగా ఉంటుందని, భారతదేశంలో కార్మిక శక్తి గణనీయంగా పెరుగుతుందని, వారి ఆకాంక్షలను నెరవేర్చటంలో విఫలమైన పక్షంలో ఆర్థిక పరిస్థితి మందగించవచ్చన్న భయాందోళన నెలకొని ఉన్నాయని ఆర్బీఐ మానిటరింగ్ కమిటీ సభ్యుడు జయంత్ ఆర్ వర్మ చేసిన ప్రకటనను అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉంది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో గరిష్టంగా ఉన్న ద్రవ్యోల్బణం 2023-24 ఆర్థిక సంవత్సరంలో దిగిరావచ్చని ఆర్థిక విశ్లేషకులు భావిస్తున్నారు. ద్రవ్యోల్బణం అదుపులోకి తీసుకొని రావడానికి కేంద్ర బ్యాంకులు భారీగా వడ్డీ రేట్లు పెంచాక 2022లో బాగా పడిపోయిన షేర్లు బాండ్ల ధరలు బాగా తగ్గాయి. గత వారంలో పెట్టుబడిదారులకు ఎంతో ఆశావాదంతో వ్యాపార దిగ్గజం వారెన్ బఫెట్ రాసిన లేఖ ఎంతో ప్రభావం చూపగలదని భావించాలి. ప్రపంచంలో వారెన్ బఫెట్ గత 50 సంవత్సరాలుగా ఇన్వెస్టర్లకు లేఖలు రాస్తూనే ఉన్నారు. బఫెట్ తన ఉత్తరాలలో తన కంపెనీ గురించే కాకుండా మొత్తం పరిస్థితిని సమీక్షిస్తుంటారు. భారీ రిస్క్ ఉండే అకౌంటింగ్ రహస్యాలు కూడా బఫెట్ తన లేఖలో వివరించారు. వడ్డీ రేట్లు, ఆయిల్ ధరలు, సంవత్సరంలోపు మార్కెట్లను దెబ్బతీసే విషయాలకు తను దూరంగా ఉంటానని పేర్కొన్నారు. మీ జీవితంలో ఏదైనా చేయాలని నిర్ణయించుకోవడం చాలా ముఖ్యం. దానిని సాధించాలన్న తపన గట్టిగా ఉండాలి. మీ మనసులో వివరమైన దార్శనికత ఉండాలి.

ప్రజావాణి

చైతన్యరథం

https://www.telugudesam.org/



"ఏపీలో ఉద్యోగుల పరిస్థితి దయనీయంగా ఉంది. సీపీఎస్ రద్దుచేసి పాత పింఛన్ విధానం అమలు చేస్తామని హామీ ఇచ్చాన సిఎం ఉద్యోగులకు జీతాలు సైతం సక్రమంగా ఇవ్వలేకపోతున్నాడు. ఇప్పటికైనా స్పందించి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి. – దేవినేని ఉమా, మాజీ మంత్రి

## విద్యా హక్కుకు అమ్మ ఒడే పరిష్కారమా?: యనమల



విద్యార్థులకు మెరుగైన విద్యను అందించి భవిష్యత్‌కు బాటలు వేయడానికి మాత్రమే పథకాలు అమలు చేస్తారని యనమల రామకృష్ణుడు అన్నారు. కాని జగన్ మాత్రం అబద్దపు ప్రచారం చేసుకునేందుకు, తప్పుడు లెక్కలతో ప్రజలను మభ్యకు గురి చేసేందుకే పథకాలు అమలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. స్కాలర్ షిప్స్ ఇవ్వమని విద్యార్థులు, విద్యార్థి సంఘాలు ప్రశ్నిస్తుంటే అమ్మ ఒడి ఇస్తున్నామంటూ ప్రచారం చేసుకున్నారన్నారు. ఇప్పుడు విద్యా హక్కు చట్టం కింద ప్రైవేటు పాఠశాలలో సీట్లు కేటాయించి, నిధులు చెల్లించమని కోరుతుంటే దీనికి సైతం అమ్మ ఒడి అమలు జమ చేస్తున్నామంటూ నిర్ణయం తీసుకోవడం దుర్మార్గమన్నారు.విద్యా హక్కు చట్టం ప్రకారం విద్యార్థుల బాధ్యత ప్రభుత్వం మీదే ఉంటుందని చట్టం చెబుతుంటే... జగన్ మాత్రం తాను చేసిందే చట్టం, తాను చెబుతున్నదే న్యాయమంటూ ప్రవర్తిస్తున్నారని విమర్శించారు. విద్యా హక్కు చట్టం అమలుకు అమ్మఒడి పథకాన్ని మెలిక పెట్టడంతో పేద విద్యార్థులకు ప్రయోజనం లేకుండా పోతుందన్నారు. విద్యా హక్కు చట్టం కింద ప్రైవేటు పాఠశాలలు 25 శాతం సీట్లు పేదలకు కేటాయించి ప్రభుత్వం నేరుగా పాఠశాలలకు ఫీజులు చెల్లించాలి. అయితే అమ్మఒడి నగదును ఫీజుగా చెల్లించాలని ప్రభుత్వం ఆదేశించడం సిగ్గుచేటన్నారు. అమ్మఒడిని ఫీజుగా కట్టాల్సినప్పుడు ఆర్టీఈ కింద సీటు పొందాల్సిన అవసరం ఏమిటి? గత ఏడాది ప్రభుత్వం ఫీజులు పాఠశాలలకు చెల్లించకపోవడంతో విద్యా హక్కు చట్టం నీరుగారిపోయిందన్నారు. ఇప్పటికే అమ్మ ఒడిని నాన్న బుడ్డిగా మార్చారు. 82 లక్షల మంది విద్యార్థులకు గాను కేవలం 44 లక్షల మందికి, రూ.15వేల నుంచి 13వేలకు కుదించి 5 ఏళ్లకు బదులు 4 ఏళ్లకే అమలు చేస్తున్నారు. పేద విద్యార్థులకు అందించే బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ ను నిలిపివేశారన్నారు. అప్పులు చేయడం, నిధులు దారి మళ్లించడంపై చూపిన శ్రద్ధ ఉపాధి హామీ సద్వినియోగంపై చూపించడం లేదని దుయ్యబట్టారు. పార్లమెంట్ స్టాండింగ్ కమిటీ నివేదిక ప్రకారం ఉపాధి హామీ పథకం నిధుల దుర్వినియోగంలో దేశంలో ఏపీ మొదటి స్థానంలో ఉండటం ప్రభుత్వ అక్రమాలకు అద్దం పడుతుందన్నారు. ఉపాధి హామీ నిధులను దారి మళ్లిస్తూ గ్రామాలలో అభివృద్ధి పనులు నిలిపివేయడంతో ఉపాధి హామీ కూలీలు పెద్ద ఎత్తున వలసలు వెళుతున్నారన్నారు. దీని ప్రభావం విద్యార్థుల చదువుల మీద పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.

## జగన్ పాలనలో వ్యవసాయ రంగం నిర్వీర్యం: ఆలపాటి




జగన్ ముఖ్యమంత్రికి అయ్యాక రాష్ట్రవ్యవసాయ రంగం నిర్వీర్యమైపోయిందని టిడిపి నేత ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర రైతాంగానికి, వ్యవసాయరంగం బలోపేతానికి ఏంచేశారో ప్రజలకు సమాధానం చెప్పాకే, జగన్ రేపు తెనాలిలో జరిగే రైతుభరోసా కార్యక్రమంలో పాల్గొనాలని డిమాండ్ చేశారు. అధికారంలోకి వస్తే వ్యవసాయాన్ని పండుగచేస్తానన్న జగన్, నాలుగేళ్ల పాలనలో దండగగా మార్చేశాడని ఆగ్రహం వ్యక్తంచేశారు . ముఖ్యమంత్రి అయితే ప్రతిరైతుకి ఏటా రూ.13,500లు ఇస్తానన్న జగన్.. మూడున్నరేళ్ల నుంచి రాష్ట్రంలోని కొద్ది మంది రైతులకు అరకొరగా ఏటా కేవలం రూ.7,500లు మాత్రమే ఇస్తున్నాడని ఆరోపించారు. కేంద్రమిచ్చే సొమ్ముతో సంబంధం లేకుండా మొత్తం రూ.13,500లు ఇస్తానన్న వ్యక్తి, ఇచ్చిన మాటతప్పి, రైతుద్రోహిగా మిగిలిపోయాడన్నారు. చంద్రబాబు అన్నదాత సుఖీభవ కింద రైతులకు ఆర్థిక సాయం చేయడానికి సొమ్మును బ్యాంకుల్లో వేస్తే, ఎన్నికలకోడ్ పేరుతో జగన్ దాన్ని అన్నదాతలకు అందకుండా అడ్డుకున్నారన్నారు. రైతుభరోసా కేంద్రాలు రైతులకు ఏంమేలు చేస్తున్నాయో ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు, యంత్రపరికరాలు, స్ప్రేయర్ల లాంటివేవీ వారికి అందించలేని అనామక కేంద్రాలుగా రైతుభరోసా కేంద్రాలు మారాయని ఆరోపించారు. తెనాలి నియోజకవర్గంలో పసుపు రైతులు గిట్టుబాటు ధరలేక అల్లాడుతున్న వైనాన్ని ముఖ్యమంత్రి రేపు చూడాలన్నారు. వారికి ఏంన్యాయం చేస్తాడో తెనాలిసభలో సమాధానం చెప్పాలన్నారు. చంద్రబాబు హయాంలో రైతులకు అమలుచేసిన పథకాల్ని అటకెక్కించిన జగన్.. రైతు ద్రోహి కాక రైతుబాంధవుడా? అని మండిపడ్డారు. వర్షాలు, వరదలకు, తెగుళ్లు, పురుగులతో పంటలు నష్టపోయిన రైతుల్ని ఆదుకోవడానికి ఈనాలుగేళ్లలో ముఖ్యమంత్రి తీసుకున్న చర్యలేమిటి? పంటనష్టపోయిన రైతులు తిరిగి మరోపంట వేసుకోవడానికి ముందుకొస్తే, టీడీపీ ప్రభుత్వం వారికి ఉచితంగా విత్తనాలు అందించిందన్నారు. తాను, తనప్రభుత్వం రైతులకష్టాన్ని దోచుకుంటోందని చెప్పడానికి ముఖ్యమంత్రి తెనాలి వస్తున్నాడా? పండించిన పంట ఉత్పత్తుల్ని కాపాడుకోవడానికి ఆఖరికి రైతులకు టార్పాలిన్లు కూడా ఇవ్వని దిక్కుమాలిన ముఖ్యమంత్రిగా జగన్ నిలిచిపోయారన్నారు. చంద్రబాబు మేథస్సు నుంచి ఉద్భవించిన పట్టిసీమ ఎందుకూ పనికిరాదని మాట్లాడిన జగన్, రేపు తెనాలిలో ఆ పట్టిసీమ నీటితో పండిన పంటలు చూసి తరించాలన్నారు. చంద్రబాబు ప్రభుత్వం ఐదేళ్లలో రూ.64వేలకోట్లతో రాష్ట్రంలో సాగునీటిప్రాజెక్టుల నిర్మాణం చేపట్టి, పోలవరాన్ని 72శాతంవరకు పూర్తిచేసింది. జగన్ నాలుగేళ్లపాలనలో రాష్ట్రంలో ఎక్కడా కొత్తగా ఒకప్రాజెక్ట్‌ను పూర్తిచేసి, 4ఎకరాలకు నీరిచ్చింది లేదన్నారు. ముఖ్యమంత్రిని అన్నదాతలు నమ్మేపరిస్థితిలేదన్నారు. రైతుకు కష్టం కలిగించి, వారిని నష్టాలపాలుచేసిన ఏప్రభుత్వం చరిత్రలో నిలిచింది లేదనే వాస్తవాన్ని జగన్ గుర్తించాలన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసిపి దిగజారుడు రాజకీయాలు : ప్రవీణ్‌కుమార్‌రెడ్డి

స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసిపినే దిగజారుడు రాజకీయాలు చేస్తుందని ప్రొద్దుటూరు టిడిపి ఇన్ చార్జి ప్రవీణ్ కుమార్ రెడ్డి అన్నారు. టిడిపిపై వైసిపి ఎమ్మెల్సీ అభ్యర్థి రామసుబ్బారెడ్డి చేసిన వ్యాఖ్యలు బాధకరమన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి దిగజారి రాజకీయం చేసిందని విమర్శించడం దారుణమన్నారు. జమ్మలమడుగులో టిడిపి అంటే శివారెడ్డి కుటుంబం... శివ రెడ్డి అంటే టిడిపి అని గుర్తు చేశారు. తెలుగుదేశం పార్టీ పొన్నపురెడ్డి కుటుంబానికి ఎంతో చేసిందన్నారు. చంద్రబాబు హయంలో మంత్రిగా పనిచేశారన్నారు. జమ్మలమడుగు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మిమ్మల్ని ఏ విధంగా పిలుస్తారో! జిల్లా ప్రజలందరికీ తెలుసు అలా పిలుస్తున్న పదవి కోసం దిగజారింది మీరు కాదా? అని ప్రశ్నించారు. టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసులరెడ్డి, బిటెక్ రవి, పుత్తా నరసింహారెడ్డి, పుట్టా సుధాకర్ యాదవ్ , మరి కొందరు నాయకులు తెలుగుదేశం పార్టీ కోసం పనిచేస్తున్నారన్నారు. యువకులకు పార్టీ బాధ్యతలు అప్పగించి బలోపేతానికి కృషి చేశారన్నారు. టిడిపిపై ఇంకో సారి దిగజారుడు వ్యాఖ్యలు చేస్తే చూస్తు ఉరుకునేది లేదని హెచ్చరించారు.

## పట్టాభిపై దాడి ప్రజాస్వామ్య విరుద్ధం: ఎమ్మెల్యే గోరంట్ల



తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి శ్రీ కొమ్మారెడ్డి పట్టాభిపై జరిగిన దాడి ప్రజాస్వామ్య విరుద్ధం అంటూ రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి పేర్కొన్నారు. సోమవారం పట్టాభి భార్య కొమ్మారెడ్డి చందన, వారి కుటుంబ సభ్యులు రాజమండ్రి సెంట్రల్ జైల్లో ఉన్న పట్టాభిని పరామర్శించారు. అనంతరం రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరిని వారి నివాసం వద్ద కలిసి మాట్లాడారు. ప్రభుత్వం తమ కుటుంబం పై కక్ష పూరితంగా వ్యవహరిస్తుందని, దౌర్జన్యంగా పోలీసులు తమ ఇంటికి వచ్చి పట్టాభిని అరెస్టు చేశారన్నారు. పోలీసులు థర్డ్ డిగ్రీ ప్రయోగించి చిత్రహింసలకు గురిచేశారని, ముఖానికి టవల్ చుట్టుకున్న ముగ్గురు వ్యక్తులు తీవ్రంగా కొట్టారని అన్నారు. పట్టాభి భార్య చందన చెబుతుంటే తనకు బాధ వేసిందని, రాష్ట్రంలో పోలీస్ వ్యవస్థ ఎవరి కోసం పని చేస్తుందో అర్థం కాని స్థితిలో ఉందన్నారు. ప్రజాస్వామ్య వ్యతిరేక కార్యక్రమాలు, చేపట్టే వారికి పోలీసు వ్యవస్థ అండగా ఉంటుందా అని ఆవేదన వ్యక్తం చేశారు. టీడీపీ కార్యకర్తలను, టిడిపి ఆఫీసులు తగలబెట్టడం, వాహనాలు ధ్వంసం చేయడం అలాంటివి వైసిపి అరాచక పాలనకు, రాక్షస పాలనకు నిదర్శన మన్నారు. పట్టాభిలాంటి ప్రజా ప్రతినిధులపై దాడిని ఖండిస్తున్నామని చెప్పారు. ప్రజలు ఇచ్చిన అధికారాన్ని వ్యక్తిగత ప్రతీకారం కోసం వైసీపీ వాడుకుంటోందని మండిపడ్డారు. దీనికి నిదర్శనం పట్టాభిపై జరిగిన దాడేనని చెప్పారు. ఈ సందర్భంగా గోరంట్ల బుచ్చయ్య చౌదరి వారి కుటుంబ సభ్యులను భయపడవద్దని ధైర్యంగా ఉండాలని, రాబోయే రోజుల్లో ఈ ప్రభుత్వానికి, ఈ నాయకులకు చరమగీతం పాడే రోజు దగ్గరలోనే ఉందన్నారు.

## తిరుపతిని అభివృద్ధి చేసింది టిడిపినే : నరసింహయాదవ్

తిరుపతిలో జరిగిన యువగళం పాదయాత్రచూసి, వైసీపీప్రభుత్వానికి మైండ్ బ్లాంక్ అయ్యింది. తెలుగుదేశంపార్టీ ఆవిర్భావం నుంచి స్వర్గీయ ఎన్టీఆర్, చంద్రబాబునాయుడు ఇద్దరూ తిరుపతి నియోజకవర్గ అభివృద్ధికి విశేషకృషి చేశారు. పద్మావతీ మహిళా విశ్వవిద్యాలయం, స్విమ్స్ ఆసుపత్రి, బర్డ్స్ ఆసుపత్రి, రేణిగుంట విమానాశ్రయ అభివృద్ధి, తిరుపతికి వచ్చిన తెలుగుగంగ ప్రాజెక్ట్, అండర్ డ్రైనేజ్ పనులు ...ఇలా చెప్పుకుంటూ పోతే టీడీపీప్రభుత్వాల హయాంలోనే తిరుపతి, తిరుమల బ్రహ్మాండంగా అభివృద్ధి చెందాయి. ప్రసాదం ధరలు, దుకాణాల అద్దెలు పెంచాడు. జగన్మోహన్ రెడ్డి పాలనలో తిరుపతిలో రూపాయి పని జరిగిందిలేదు..ఎక్కడా చిన్నఅభివృద్ధి కార్యక్రమం జరిగిందిలేదు. తిరుపతి చుట్టుపక్కల ఉన్న విలువైనభూముల్ని కొట్టేయడానికి జగన్ అతని అనుచరులు సీలింగ్ విధానాన్ని తీసుకొచ్చారు..దాన్ని తక్షణమే ఎత్తేయాలని టీడీపీ తరుపున డిమాండ్ చేస్తున్నాం. చంద్ర బాబు శ్రీకాళహస్తి, తిరుపతి నియోజకవర్గాల పరిధిలో వందలాదిపరిశ్రమలు తీసుకొస్తే, జగన్ వాటిని కమీషన్ల కక్కుర్తితో తరిమేస్తున్నాడు. తిరుమల, తిరుపతి అభివృద్ధిలో టీడీపీప్రభు త్వాల పాత్రేమిటో, జగన్ ప్రభుత్వ భాగస్వామ్యమేమిటో బహిరంగం చర్చించడానికి తాము సిద్ధం. వైసీపీనేతలు సిద్ధమా?"

చైతన్యరథం
https://www.telugudesam.org/




లిక్కర్ స్కామ్‌లో ఢిల్లీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా అరెస్టు చేయడంతో ఆమ్ ఆద్మీ పార్టీ ఆందోళనలకు దిగుతోంది. కొంత మంది రాజకీయవేత్తల ఒత్తిడి కారణంగానే సీబీఐ అధికారులు అరెస్టు చేశారు.

- అరవింద్ కేజ్రీవాల్, ఢిల్లీ ముఖ్యమంత్రి

# ఢిల్లీ ఉపముఖ్యమంత్రి మనీష్ సిసోడియా అరెస్టు

## సిసోడియా అరెస్టుకు నిరసనగా బ్లాక్ డే

ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ కుంభకోణంలో ఆప్ సీనియర్ నాయకుడు, ఢిల్లీ ఉప ముఖ్య మంత్రి మనీష్ సిసోడియాను ఆదివారం సీబీఐ అరెస్టు చేసి సోమవారం మధ్యాహ్నం రూస్ అవెన్యూ కోర్టుకు తీసుకొచ్చి న్యాయమూర్తి ఎంకె నాగపాల్ ఎదుట హాజరు పరిచారు. సిసోడియాను ఐదు రోజుల కస్టడీకి అనుమతించవలసి ందిగా న్యాయమూర్తిని సీబీఐ కోరింది. సీబీఐ కస్టడీ వినతిపై న్యాయ స్థానం ఉత్తర్వులను రిజర్వ్ చేసింది. ఇందుకు సంబంధించి ఉత్తర్వులను సోమవారం రాత్రికి ప్రకటించవచ్చునని భావిస్తున్నారు. తమ ప్రశ్నలకు ఆయన సూటిగా జవాబివ్వకుండా దాటవేత ధోరణిలో వ్యవహరిస్తున్నారని సీబీఐ ఆరోపించింది. ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ రూపకల్పన ఆయన మార్గనిర్దేశనంలోనే జరిగిందని సీబీఐ పేర్కొంది. ఇటీవల కాలంలో ఆయన మూడు ఫోన్లు మార్చారని, ముఖ్యమైన ఫైల్స్ మాయం చేశారని సీబీఐ ఆరోపించి ంది. కాగా, తన ఫోన్లు సీబీఐనే స్వాధీనం



చేసుకుందని సిసోడియా న్యాయమూర్తికి తెలిపారు. సిసోడియాను అరెస్టు చేయడానికి వ్యతిరేకంగా ఆప్ పార్టీ పిలుపు మేరకు సోమవారం బ్లాక్‌డేను పాటించారు. నాయకులు, కార్మికులు సోమవారం పలు రాష్ట్రాల్లో నిరసనలు జరిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఆయా ప్రభు త్వాలు గట్టి భద్రత చర్యలు చేపట్టాయి. చండీగఢ్, న్యూఢిల్లీ, భోపాల్, ఇతర నగరాల్లో నిరసనలు జరిగాయి. సోమ వారం ఉదయం ఢిల్లీలోని బీజేపీ ప్రధాన కార్యాలయం చుట్టూ భద్రత ఏర్పాటు చేశారు. అన్ని ప్రధాన మార్గాలను మూసివేస్తూ పోలీసులు బారికేడ్లు ఏర్పాటుచేశారు. శాంతిభద్రతలను నిర్వహించడానికి పారామిలిటరీ దళాలను కూడా మోహరించారు. సీబీఐ కార్యాలయం సమీపంలో నిరసన వ్యక్తం చేస్తున్న ఆప్ ఎంపి సంజయ్ సింగ్, రాష్ట్ర మంత్రి గోపాల్ రాయ్ సహా 50 మందిని పోలీసులు ఆదివారం అదుపులోకి తీసు కున్నారు. త్రిలోక్పురి రోహిత్ కుమార్ మెహ్రౌలియాకు చెందిన ఎమ్మెల్యే, సంగం విహార్ దినేష్ మోహనియాకు చెందిన ఎమ్మెల్యే ను అదుపులోకి తీసుకున్నారు.

## ఉల్లి ఎగుమతులపై నిషేదం లేదు

ఉల్లి ఎగుమతులపై నిషేధం విధించే ప్రసక్తే లేదని కేంద్రం తేల్చి చెప్పింది. ఉల్లి ఎగుమతులను నిషేధించేందుకు కేంద్రం ప్రయత్నిస్తోందని నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్‌సీపీ) నాయకురాలు సుప్రియా సూలే చేసిన ప్రకటనపై కేంద్ర వాణిజ్య మంత్రి పియూష్ గోయల్ స్పందిస్తూ, భారతదేశం నుంచి ఏ దేశానికి ఉల్లి ఎగుమతులపై నిషేధం లేదని, తప్పుదోవ పట్టించే ప్రకటనలు సరికాదని అన్నారు. 2022 జూలై నుంచి డిసెంబర్ వరకు ఉల్లి ఎగుమతులు ప్రతి నెలా 40 మిలియన్ డాలర్ల మార్కును అధిగమించాయని, రైతులకు ప్రయోజనం చేకూర్చిందని గోయల్ చెప్పారు. 2022 ఏప్రిల్, డిసెంబర్ మధ్య $ 523.8 మిలియన్ డాలర్ల విలువైన ఉల్లిపాయలు ఎగుమతి చేయబడినట్లు వాణిజ్య మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది.

## కేంద్రమంత్రి కాన్వాయ్‌పై దాడి : బీజేపీ తీవ్ర హెచ్చరిక

ఉత్తర బెంగాల్‌లోని కూచ్‌బెహార్ జిల్లాలోని అంబారీ వద్ద కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి నిషిత్ ప్రమాణిక్ కాన్వాయ్‌పై తృణమూల్ కాంగ్రెస్ కార్యకర్తలు దాడి చేశారు. ఈ అంశ ంపై రాష్ట్రంలో అరాచక పాలన ఆపక పోతే రాష్ట్రపతి పాలన విధించే అవ కాశం ఉందని బెంగాల్ బీజేపీ అధ్యక్షుడు సుకాంత మజుందార్ హెచ్చరించారు. కేంద్ర మంత్రిపై దాడిని నిరసిస్తూ వందలాది మంది పార్టీ కార్యకర్తలు ఆదివారం రాష్ట్రం లోని అన్ని పోలీసు స్టేషన్ల వెలుపల నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. "టీఎంసీ అన్ని హద్దులు దాటుతోంది. కేంద్ర మంత్రి వాహనంపై దాడిచేసే ముందు వారి గూండాలు ఒక్కసారి కూడా ఆలోచించరు. ఓ మంత్రిపై దాడిచేయగలరంటే సామాన్యుల పరిస్థితి ఏంటో తేలిగ్గా అర్థమవు తుంది. "నిషిత్ ప్రమాణిక్ కాన్వాయ్‌పై శనివారం జరిగిన దాడి సంఘటన రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితి విఫలమైందనడానికి స్పష్టమైన ఉదా హ అని వర'ణని మజుందార్ వ్యాఖ్యానించారు.

## డివైడర్‌ను ఢీకొన్న డబుల్ డెక్కర్

యమునా ఎక్స్‌ప్రెస్‌వేపై డివైడర్‌ను ప్రయాణీకుల బస్సు ఢీకొన్న రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి చెందగా, 40 మంది గాయపడ్డారు. ఢిల్లీ నుంచి బిహార్ వెళ్తున్న డబుల్ డెక్కర్ బస్సు ఆదివారం రాత్రి డివైడర్‌ను ఢీకొని బోల్తా పడింది. క్షతగాత్రులను జిల్లా ఆసుపత్రికి తరలించారు. మైలురాయి 88కి సమీపంలో ఈ ప్రమాదం జరిగి ందని జిల్లా మేజిస్ట్రేట్ పుల్కిత్ ఖరే తెలిపారు. బస్సు నరేలా నుంచి ప్రయా ణం ప్రారంభించి బీహార్‌లోని దర్భం గాకు బయలుదేరింది. ప్రమాదం తర్వా త రద్దీగా ఉండే ఎక్స్‌ప్రెస్‌వేపై చాలా సేపు జామ్ ఏర్పడింది. మార్గాన్ని క్లియ ర్ చేయడానికి చాలా గంటలుపట్టింది.

## పంజాబ్ ఘటనల వెనుక విదేశీశక్తులు : భగవంత్ మాన్

అమృత్‌సర్ జిల్లాలోని అజ్నాలా వద్ద జరిగిన హింసాకాండ నేపథ్యంలో ప్రతిపక్షాల కాల్పుల్లో పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ శాంతి భద్రతలు క్షీణిస్తాయనే భయాలను తొలగించేందుకు ప్రయత్నించారు. ఘర్షణలు పొరుగున ఉన్న పాకిస్థాన్‌ను ప్రేరేపించే ప్రయత్నమని పేర్కొన్నారు. 1,000 మంది అమృతపాల్ సింగ్ (ఖలిస్థాన్ సానుభూతిపరుడు) అనుచరులు, రాడికల్ సంస్థ 'వారిస్ పంజాబ్ దే' జైలులో ఉన్న సహచరుడిని విడిపించేందుకు అజ్నాలా పోలీసు స్టేషన్‌ను ముట్టడించారు. వీరు పంజాబ్‌కు ప్రాతినిధ్యం వహించేవారు కాదని పంజాబ్ ముఖ్యమంత్రి భతవంత్ మాన్ అన్నారు. ఆయన గుజరాత్‌లోని భావ్‌నగర్‌లో విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో శాంతికి భంగం కలిగించే ప్రయత్నంలో పాకిస్థా న్ వారికి నిధులు సమకూర్చిందని మాన్ ఆరోపించారు. ఫిబ్రవరి 23న ఖలిస్థాన్ అనుకూల సంస్థకు చెందిన వేలాది మంది అనుచరులు అజ్నాలా పోలీస్ స్టేషన్‌లోకి బలవంతంగా ప్రవేశించి, కత్తులు, అధిక



స్థాయి తుపాకీలు ధరించి లవ్‌ప్రీత్ తూఫాన్‌ను విడుదల చేయకుంటే తీవ్ర పరిణామాలుంటాయని పోలీసులను బెదిరించవ నేపథ్యంలో మాన్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఖలిస్థాన్ అనుకూల నినాదాలు లేవనెత్తడం, రాష్ట్రంలో క్షీణిస్తున్న శాంతిభద్రతల పరిస్థితిని ప్రస్తావిస్తూ 1,000 మందిని మొత్తం పంజాబ్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న వారు కాదని, వారు పంజాబ్ ఉగురించి చేసిన నినాదాలు దేశద్రోహపూరితంగా ఉన్నాయని, విదేశీ శక్తులు, ప్రత్యేకించి పాకిస్థాన్‌తో నిధులు సమకూరుస్తున్న వ్యక్తులున్నారని ఆయన చెప్పారు. పంజాబ్‌లో శాంతి నెలకొందని, తమ ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపిస్తోందని ఆయన నొక్కి చెప్పారు.

## కశ్మీరీ పండిట్ హత్య

దక్షిణ కశ్మీర్‌లోని పుల్వామాలో ఆదివారం ఉదయం ఒక బ్యాంకు వద్ద సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్న కశ్మీరీ పండిట్‌ను ఉగ్రవాదులు కాల్చిచంపారు. పుల్వామాలోని అచన్ గ్రామానికి చెందిన సంజయ్ శర్మ అనే బాధితుడు స్థానిక మార్కెట్‌కు వెళ్తుండగా ఉగ్రవాదులు దాడి చేశారు. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన అతడిని ఆస్పత్రికి తరలించ ˇగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. అక్టోబరు తర్వాత లోయలో కశ్మీరీ పండిట్‌పై దాడి జరగడం ఇదే తొలిసారి. గత ఏడాది అక్టోబర్‌లో షోపియాన్‌లోని చౌదరి గుండ్ గ్రామంలో కశ్మీరీ పండిట్ రైతు పురాణ్ క్రిషన్ భట్‌ను అనుమానిత ఉగ్రవాదులు అతని ఇంటి వెలుపల కాల్చి చంపారు. గ్రామం నుంచి పది కుటుంబాలు వెంటనే జమ్మూకు బయలుదేరడంతో ఈ హత్య లోయ నుంచి తాజా వలసలను ప్రేరేపించింది.

## అగ్నిపథ్‌కు ఢిల్లీ హైకోర్టు గ్రీన్‌సిగ్నల్

సాయుధ బలగాల్లో రిక్రూట్‌మెంట్ కోసం కేంద్రం ప్రవేశపెట్టిన అగ్నిపథ్ పథకాన్ని ఢిల్లీ హైకోర్టు సోమవారం సమర్థించింది. దేశ ప్రయోజనాల దృష్ట్యా, సాయుధ బలగాలు మెరుగ్గా ఉండేలా రూపొందిన పథకమని పేర్కొంది. ప్రధాన న్యాయమూర్తిక జస్టిస్ సతీష్ చంద్ర శర్మ, జస్టిస్ సుబ్రమణియం ప్రసాద్‌లతో కూడిన ధర్మాసనం పథకంపై దాఖలైన పిటిషన్లను కొట్టివేసింది. ఇందులో జోక్యం చేసుకోవడానికి ఎటువంటి కారణం లేదని స్పష్టంచేసింది. గతంలో వచ్చిన కొన్ని ప్రకటనల ప్రకారం సాయుధ దళాలకు రిక్రూట్‌మెంట్ ప్రక్రియకు సంబంధించిన పిటిషన్లను కోర్టు కొట్టివేసింది. అయితే అటువంటి అభ్యర్థులకు రిక్రూట్‌మెంట్ కోరే హక్కు లేదని స్పష్టం చేసింది. గత ఏడాది డిసెంబరు 15న ఈ పిటిషన్‌పై తీర్పును రిజర్వ్‌లో ఉంచింది. 2022 జూన్ 14న ఆవిష్కరించిన అగ్నిపథ్ స్కీమ్, సాయుధ దళాలలో యువత రిక్రూట్‌మెంట్ కోసం నియమాలను నిర్దేశిస్తుంది. ఈ నిబంధనల ప్రకారం, 17-21 సంవత్సరాల మధ్య వయసున్నవారు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. వారు నాలుగు సంవత్సరాల పదవీకాలానికి తీసుకుంటారు. ఈ పథకంలో 25 శాతం మందికి తదనంతరం సాధారణ సేవలను మంజూరు చేసేందుకు వీలు కల్పిస్తుంది. ఈ పథకాన్ని ఆవిష్కరించిన తర్వాత, ఈ పథకానికి వ్యతిరేకంగా పలు రాష్ట్రాల్లో నిరసనలు వెల్లువెత్తాయి.

చైతన్యరథం
https://www.telugudesam.org/

> నాటో కూటమి సభ్య దేశాలు రష్యా 'వ్యూహాత్మక పరాజయాన్ని' వాంఛిస్తున్నాయి. అలాంటి పరిస్థితుల్లో వాటి అణు సామర్థ్యాలను మేం ఎలా విస్మరించగలం. మా భద్రత, వ్యూహాత్మక సుస్థిరత దృష్ట్యానే 'న్యూ స్టార్ట్' నుంచి వైదొలిగాం. - వ్లాదిమిర్ పుతిన్, రష్యా అధ్యక్షుడు



# సింగపూర్ టీడీపీ ఆధ్వర్యంలో తెలుగుదేశం గెలుస్తోంది రా పాట విడుదల



నారా లోకేష్ యువగళం పాదయాత్రకు తమవంతు మద్దతుగా తెలుగుదేశం సింగపూర్ రూపొందించిన "తెలుగుదేశం గెలుస్తోంది రా" పాటను తణుకు మాజీ శాసనసభ్యులు అరిమిల్లి రాధాకృష్ణ, ఎన్.ఆర్.ఐ టీడీపీ వేమూరి రవి కుమార్ , ఉమ్మడి ప్రకాశం నెల్లూరు చిత్తూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ ముఖ్య అతిథులుగా వర్చువల్‌గా పాల్గొని విడుదల చేశారు. ఈ సంధర్భంగా రాధాకృష్ణ ప్రసంగిస్తూ రాష్ట్రంలో అరాచక పాలన పోయి మళ్లీ చంద్రబాబు పాలన రావాలని. అందుకోసం ఎన్.ఆర్. ఐలు తమవంతు పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ఎన్.ఆర్.ఐ టీడీపీ వేమూరి రవి మాట్లాడుతూ తెలుగుదేశం గెలుపు కోసం ప్రవాస భారతీయులు పోషించాల్సిన పాత్ర వివరించారు. డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ మార్చి 13న జరిగే పట్టభద్రుల ఎన్నికల్లో ప్రవాసాంధ్రులు తమకు తెలిసిన వారితో ఓట్లు వేయించి టీడీపీ గెలుపునకు కృషి చేయాలని కోరారు.

"తెలుగుదేశం గెలుస్తోంది రా" పాటకు పని చేసిన సాంకేతిక బృందం సభ్యులు వంశీ, చందు విజువల్స్ వివరాలు తెలియచేశారు.సింగపూర్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి 200మందికి పైగా అభిమానులు హాజరయ్యారు. "తెలుగుదేశం గెలుస్తోంది రా" పాట అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథులకు టీడీపీ సింగపూర్ వారు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఇరాన్‌లో షాక్ విద్యార్థినులపై విషప్రయోగం

టెహ్రాన్: బురఖా నిబంధనలపై ఉద్యమిస్తున్న విద్యార్థులపై ఇరాన్‌లో కొత్తరకం ప్రాణాంతకమైన విధానాలకు అమలుచేస్తుండడం ఒక్క ఇరాన్‌కే కాదు. ప్రపంచానికి కూడా షాక్ కలిగిస్తోంది. పాఠశాలలకు వెళ్లే వందలాది మంది విద్యార్థినులు ఇటీవలి కాలంలో శ్వాసకోశ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నారు. వారిపై విషప్రయోగం జరిగిందని స్వయానా ప్రభుత్వమే ధ్రువీకరించడం విశేషం. బాలికల విద్యను నిలిపివేయాలనే ఉద్దేశంతో పవిత్ర నగరమైన కోమ్‌లోని పాఠశాల విద్యార్థినులపై 'కొంతమంది' విషప్రయోగం చేశారని ఇరాన్ డిప్యూటీ మంత్రి ఆదివారం మీడియాతో చెప్పారు. నవంబర్ చివరి నుంచి టెహ్రాన్‌కు దక్షిణంగా ఉన్న కోమ్‌లో పాఠశాల విద్యార్థినులలో వందలాది శ్వాసకోశ విషప్రయోగం కేసులు నమోదయ్యాయి. వారిలో చాలామంది వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారని ఆయన తెలిపారు. ఆదివారం డిప్యూటీ హెల్త్ మినిస్టర్ యూనెస్ పనాహి విషప్రయోగాలు ఉద్దేశపూర్వకంగానే జరిగాయని పరోక్షంగా ధ్రువీకరించారు. కోమ్ పాఠశాలల్లో అనేకమంది విద్యార్థులపై విషప్రయోగం జరిగిన తర్వాత, కొంతమంది అన్ని పాఠశాలలను, ముఖ్యంగా బాలికల పాఠశాలలను మూసివేయాలని కోరినట్లు వెల్లడైందని అని పనాహిని ఉటంకిస్తూ ఇర్నా వార్తా సంస్థ పేర్కొంది.

## జి 20 లో భారత్ పాత్ర ప్రశంసనీయం : అమెరికా



వాషింగ్టన్: ప్రపంచ వేదికపై భారతదేశ పాత్ర పెరుగుతూనే ఉందని, భారత్-అమెరికా బంధాలు ప్రధానాంశాల్లో భాగమని అమెరికా విదేశాంగ శాఖ సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. గత వారం సిలికాన్ వ్యాలీ పర్యటన సందర్భంగా కమ్యూనిటీ నాయకులు, స్థానిక ఎథిక్ ఇండియన్ మీడియా రిపోర్టర్లతో మాట్లాడుతూ, దక్షిణ, మధ్య ఆసియా డిప్యూటీ అసిస్టెంట్ సెక్రటరీ నాన్సీ ఇజ్జో జాక్సన్ కూడా జి 20కి అధ్యక్షత వహించడం ద్వారా తన వృద్ధిని భారత్ వేగవంతం చేస్తుందన్నారు.

## ద్వేషించే దేశాలకు సాయం ఆపేస్తా: నిక్కీ హేలీ



వాషింగ్టన్ : అధ్యక్షురాలిగా తనను ఎన్నుకుంటే అమెరికాను ద్వేషించే దేశాలకు సాయం నిలిపివేస్తానని భారతీయ-అమెరికన్ రిపబ్లికన్ అధ్యక్ష అభ్యర్థి నిక్కీ హేలీ ప్రకటించారు. ఈ సందర్భంగా అమెరికాను ద్వేషించే దేశాలుగా చైనా, పాకిస్థాన్‌లను ప్రస్తావించారు. అటువంటి దేశాలకు అందించే విదేశీసాయంలో ఎక్కువ శాతం తగ్గిస్తానని ఆమె చెప్పారు. 51 ఏళ్ల సౌత్ కరోలినా గవర్నర్, ఐక్యరాజ్య సమితిలో అమెరికా మాజీ రాయబారి ఈ నెల ప్రారంభంలో ఆమె 2024 అధ్యక్ష బిడ్‌ను అధికారికంగా ప్రారంభించారు. "మనల్ని ద్వేషించే దేశాలకు విదేశీ సాయంలో ప్రతి పైసా తగ్గిస్తాను. బలమైన అమెరికా చెడ్డవాళ్లను ప్రోత్సహించదు. గర్వించదగిన అమెరికా మన ప్రజల కష్టార్జిత డబ్బును వృథా చేయదు. మన పక్షాల నిలిచే అసలైన స్నేహితులే మనకు నమ్మకస్తులైన అర్హులు' అని న్యూయార్క్ పోస్టులో పేర్కొన్నారు.

## రష్యా తాజా దాడుల్లో ఐదుగురు మృతి

ఉక్రెయిన్‌లోని ఖార్కివ్‌లో రష్యా క్షిపణి దాడిలో ఐదుగురు మృతి చెందారు. రష్యా జరిపిన వరుస దాడులకు ఐదుగురు మరణించారని ఖార్కివ్ ప్రాంతం యొక్క ఆరోగ్య విభాగం అధిపతి మాక్సిమ్ ఖౌస్టోవ్ తెలిపారు. రష్యా దాడులకు భవనాలు ధ్వంసమయ్యాయి. కార్లు మంటల్లో కాలిపోతూ కనిపించాయి. ఉక్రెయిన్‌లోని రెండో అతిపెద్ద నగరమైన ఖార్కివ్‌లో ఆదివారం జరిగిన వరుస దాడుల్లో కనీసం ఐదుగురు మరణించారని, 13 మంది గాయపడ్డారని రాయిటర్స్ తెలిపింది. నగరం అంతటా మంటలు చెలరేగాయని, దాడుల్లో దెబ్బతిన్న భవనాల పైకప్పులు కూలిపోయాయని పేర్కొంది. సెంట్రల్ ఖార్కివ్‌లోని నివాస ప్రాంతాలలో ఐదు మంటలు వ్యాపించాయి. ఫైర్ ఇంజన్లు సిటీ సెంటర్ అంతటా అన్ని వైపులకూ పరుగులు తీస్తూ కనిపించాయి. కాగా, జి 20 సమావేశంలో ఉక్రెయిన్ యుద్ధంపై చైనా వైఖరికి జర్మనీ విచారం వ్యక్తంచేసింది.

# కాలిఫోర్నియాలో తుపాను బీభత్సం



కాలిఫోర్నియా: కాలిఫోర్నియాలో గతంలో ఎన్నడూ లేనివిధంగా తుపాను వలలో చిక్కుకుని గిలగిల్లాడుతోంది. శని, ఆదివారాలు విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో నగరమంతా కారుచీకట్లు కమ్ముకున్నాయి. శనివారం లాస్ ఏంజిల్స్ ప్రాంతంలో దాదాపు 85,000 గృహాలు , వ్యాపారాలకు కరెంటు లేకుండా పోయింది.తుఫానులు కాలిఫోర్నియాలోని కొన్ని భాగాలను దెబ్బతీయడం, మంచును ఎత్తైన ప్రాంతాలకు తీసుకురావడం, ఫ్లాట్‌ల్యాండ్‌ల్లో వర్షం, వడగళ్లతో నానా బీభత్సంగా వాతావరణం కనిపించింది. నగరం నుంచి ఉత్తరం వైపునకు వెళ్లే అతి పెద్ద రహదారిలో భారీ మంచు పేరుకుపోవడంతో మూసివేశారు. అంతేగాక లాస్ ఏంజిల్స్ చుట్టుపక్కల ఉన్న అనేక దక్షిణ ప్రాంతాల రహదారులు వరదల కారణంగా మూతపడ్డాయి. ఉత్తర కాలిఫోర్నియాలో, శాన్ ఫ్రాన్సిస్కోలో శనివారం రికార్డు చలి ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. శనివారం కొంతమేరకు ఉపశమనం లభించినా తర్వాత మళ్లీ వర్షం, మంచు మొదలవడంతో ఆదివారం నుంచి బుధవారం వరకు ప్రయాణాన్ని నివారించాలని నేషనల్ వెదర్ సర్వీస్ శాక్రమెంటో నివాసులను హెచ్చరించింది. "భారీ మంచు చలి గలుల నుంచి వచ్చే విపరీతమైన ప్రభావాలు అసాధ్యమైన డ్రైవింగ్ పరిస్థితులకు, విస్తృతమైన రహదారి మూసివేతలు తప్పనిసరి కావడం. ప్రయాణాలు అత్యంత ప్రమాదకరంగా మారడంతో ముందు జాగ్రత్త చర్యగా రహదారులను మూసివేశామని అధికారులు ప్రకటించారు. శాక్రమెంటో లోయలో గంటకు 50 మైళ్ల (80 కి.మీ) వేగంతో, సమీపంలోని సియెర్రా నెవాడా పర్వతాలలో గంటకు 70 మైళ్ల వేగంతో గాలులు వీస్తాయి. తీవ్రమైన శీతాకాల పరిస్థితుల కారణంగా యోస్మైట్ నేషనల్ పార్క్ బుధవారం వరకు మూసివేశారు.

## భారతీయ ఐటీ ఉద్యోగులకు వీసా సులభతరం : జర్మనీ


బెర్లిన్: ఐటీ రంగంలో నిపుణులైన కార్మికులు లేనందువల్ల భారత్ ఐటీ ఉద్యోగులను ప్రోత్సహించే చర్యల్లో భాగంగా భారత సమాచార సాంకేతిక నిపుణులు జర్మనీలో పనిచేయడానికి వర్క్ వీసాలను సులభతరం చేయాలని కోరుకుంటున్నామని భారతీయ ఐటీ ఉద్యోగులకు వీసా దరఖాస్తును సులభతరం చేయాలని జర్మనీ ఛాన్సలర్ ఒలాఫ్ స్కోల్జ్ తెలిపారు. సాఫ్ట్‌వేర్ డెవలపర్లకు, ఐటి డెవలప్‌మెంట్ నైపుణ్యాలు ఉన్నవారికి జర్మనీ మరింత ఆకర్షణీయంగా మారుతుందని, ఈ సంవత్సరం తమ ప్రభుత్వానికి ఈ రంగాలకు ప్రాధాన్యమిస్తుందని స్కోల్జ్ చెప్పారు. "మేము వీసాల జారీని సులభతరం చేయాలనుకుంటున్నాము," అని అతను భారతదేశ హైటెక్ హబ్ బెంగళూరును సందర్శించిన సందర్భంగా విలేకరులతో అన్నారు. "చట్టపరమైన ఆధునీకరణను పక్కన పెడితే మేము మొత్తం బ్యూరోక్రాటిక్ ప్రక్రియను కూడా ఆధునీకరించాలనుకుంటున్నా"మని స్కోల్జ్ చెప్పారు. జర్మనీకి వచ్చినప్పుడు భాష మాట్లాడని కార్మికుల గురించి అడిగిన ప్రశ్నకు, ప్రజలు మొదట ఇంగ్లీషు మాట్లాడే దేశానికి వచ్చి, తరువాత జర్మన్‌ని సంపాదించినట్లయితే దానిని అడ్డంకిగా చూడకూడదన్నారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

తేనె కళ్ళకు చాలా మంచిది. దాహాన్ని తీరుస్తుంది. కఫాన్ని దూరం చేస్తుంది. మూత్ర సంబంధ సమస్యలు, శ్వాసనాళాల్లో ఆస్తమా, దగ్గు, విరేచనాలు, వికారం, వాంతులని దూరం చేస్తుంది. గుండెకి చాలా మంచిది. చర్మాన్ని మెరుగ్గా చేస్తుంది.



# నానబెట్టిన వాల్‌నట్స్‌తో మధుమేహానికి చెక్!




మధుమేహం (డయాబెటిస్) ఈ రోజుల్లో ప్రతి ఒక్కరికీ వచ్చేస్తోంది. ఒకప్పుడు వయస్సు మీదకు వచ్చినప్పుడు మాత్రమే ఈ వ్యాధి బయటపడేది. ఇప్పుడు మారిన జీవశైలి, ఒత్తిడి వల్ల ఇది సాధారణ వ్యాధిగా మారిపోయింది. ఆరోగ్యకరమైన పోషకాహారం గురించి మాట్లాడుకునేప్పుడు నట్స్, సీడ్స్ ప్రముఖంగా వినిపిస్తాయి. ఎందుకంటే వీటిల్లో చాలా ప్రయోజనాలు ఉంటాయి. ఇవి శరీరాన్ని శక్తివంతంగా ఉంచుతాయి. పోషకాలతో నిండిన అటువంటి వాటిల్లో ఒకటి వాల్‌నట్స్. వాల్‌నట్‌లు, మనిషి మెదడు ఆకారంలో ఉంటుంది. శరీరం మొత్తానికి ఉపయోగపడుతుంది. కొన్ని అధ్యయనాల ప్రకారం, డయాబెటిస్‌ను కంట్రోల్ చేయడంలో బాగా పనిచేస్తుంది. వాల్‌నట్‌లను నానబెట్టడం ఆరోగ్యకరమైన అలవాటు, ఎందుకంటే నట్స్, సీడ్స్ లో కొన్ని ఎంజైమ్‌లు ఉంటాయి. ఈ ఎంజైమ్‌లను పచ్చిగా జీర్ణం చేయడం కష్టం. అందువల్ల, వీటిని నానబెట్టడం వల్ల చక్కగా జీర్ణమవుతాయి. అంతేకాదు నానబెట్టడం వల్ల వాటిలోని పోషకవిలువలు తగ్గిపోవని, లక్షణాల్లో ఏమాత్రం తేడా రాదని తేలింది. ప్రతిరోజూ నానబెట్టిన వాల్‌నట్‌లను తినడం వల్ల టైప్ 2 డయాబెటిస్‌ను కంట్రోల్ చేయచ్చట. వీటిల్లో ఫైబర్ సమృద్ధిగా ఉంటుంది. రక్తంలో చక్కెరను శరీరంలోకి విడుదల చేయడాన్ని తగ్గిస్తాయి. ఇది హానికరమైన చక్కెర స్థాయిలు అకస్మాత్తుగా పెరగకుండా చూస్తాయి. అలాగే, నానబెట్టిన వాల్‌నట్‌లలో గ్లైసెమిక్ ఇండెక్స్ 15 మాత్రమే ఉంటుంది. వాల్‌నట్‌లు ఇన్సులిన్ నిరోధకతను పెంచడానికి, రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడతాయని కూడా తేలింది.

## ఆరోగ్య చిట్కాలు

**1** టీ తాగే ముందు ఓ గ్లాసు నీరు తాగడం మంచిది. డైరెక్టుగా టీ తీసుకుంటే అజీర్ణం, గుండెల్లో మంట కలుగుతుంది. కెఫీన్ మూత్ర విసర్జన స్వభావం కలిగి ఉంటుంది.



**2** స్వీట్స్, బేకరీ ఫుడ్స్, సాఫ్ట్ డ్రింక్స్ సిఫార్సు చేసిన దానికంటే ఎక్కువ చక్కెర శాతం ఉంటుందని, ఇవి ఎక్కువగా తింటే ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదమని డాక్టర్లు హెచ్చరిస్తున్నారు.



**3** మీ టూత్ బ్రష్‌ను సెలెక్ట్ చేసుకునేప్పుడు, రెండు విషయాలు గుర్తుపెట్టుకోండి. ట్రిపుల్-యాక్షన్ బ్రిస్టల్స్, డైమండ్ షేప్ హెడ్స్. ఈ టూత్ బ్రష్‌లు మురికిగా ఉన్న ఏరియాను పూర్తిగా క్లీన్ చేయడానికి స్పెషల్‌గా తయారు చేశారు. మీరు ఎలక్ట్రిక్ టూత్ బ్రష్‌ని కూడా వాడొచ్చు.

## హెల్ప్ డెస్క్

### ఆ సమస్యకు రాత్రి కొలువే కారణమా?

కంటినిండా నిద్ర లేకపోవడం కూడా నెలసరి సమస్యకు ఓ ప్రధాన కారణమే. రాత్రి ఉద్యోగం తప్పనిసరి అయినప్పుడు, ఆఫీసు నుంచి వచ్చిన తర్వాత అయినా సరే.. ఏకధాటిగా ఎనిమిది గంటల నిద్ర ఉండేలా చూసుకోవాలి. ఆ సమయంలో ఫోన్లలాంటివన్నీ పక్కన పెట్టాలి. రెండో విషయం.. అమ్మాయి అయినా, అబ్బాయి అయినా శరీరానికి వ్యాయామం అవసరం. మీ విషయంలోనూ ఇది ముఖ్యం. రోజూ ఒక సమయం పెట్టుకుని వ్యాయామం చేయండి. ఎత్తుకు తగిన బరువు ఉన్నారా లేదా అన్నదీ పరిచూసుకోండి. ఒక వేళ ఊబకాయం ఉంటే తగ్గడానికి ప్రయత్నించండి. భారతీయ మహిళలకు పొట్ట ప్రాంతంలో కొవ్వు ఎక్కువగా పేరుకుపోతుంది. దీన్ని 'విసెరల్ ఫ్యాట్'గా పిలుస్తారు. సన్నగా కనిపించేవారిలోనూ ఈ సమస్య ఉంటుంది. వ్యాయామంతో పాటు తిండి, నిద్ర, వ్యాయామం.. ఈ మూడూ సరైన రీతిలో ఉండేలా చూసుకుంటే నెలసరి కూడా సక్రమంగా వస్తుంది.

## ఆనియన్ రింగ్స్‌కు బదులుగా క్యాప్సికమ్ రింగ్స్ ట్రై చేయండి



కావలసినవి : క్యాప్సికమ్ 3, (గుండ్రంగా చక్రాల్లా కట్ చేసుకోవాలి). శనగపిండి 1 కప్పు, బియ్యప్పిండి, కారం 1 టేబుల్ స్పూన్ చొప్పున ఉప్పు తగినంత. బేకింగ్ సోడా పావు టేబుల్ స్పూన్, అల్లం వెల్లుల్లి పేస్ట్ పావు టీ స్పూన్, నీళ్లు సరిపడా, నూనె డీప్ ఫ్రైకి సరిపడా, తయారీ : ముందుగా ఒక బౌల్ తీసుకోవాలి. అందులో శనగపిండి, బియ్యప్పిండి, కారం, తగినంత ఉప్పు వేయాలి.
అదే విధంగా బేకింగ్ సోడా, అల్లం వెల్లుల్లి పేస్ట్ వేసుకుని బాగా కలిపాలి.
కొద్దికొద్దిగా నీళ్లు పోసుకుంటూ తోపులా చేసుకోవాలి.
అందులో క్యాప్సికమ్ ముక్కల్ని బాగా ముంచి..
కాగుతున్న నూనెలో దోరగా వేయించుకోవాలి.
వేడివేడిగా ఉన్నప్పుడే సర్వ్ చేసుకోవాలి.
టొమాటో సాస్ లేదా చట్నీల్లో ఈ రింగ్స్ భలే రుచిగా ఉంటాయి.



చైతన్యరథం
https://www.telugudesam.org/

# చిత్రం

"నేను ఎంత ఎదిగినా, ఎంత దూరం ప్రయాణించినా, మీ ప్రేమాభిమానాన్ని మర్చిపోలేను. నాపై ఇంతటి అభిమానాన్ని చూపిస్తున్నందుకు ధన్యవాదాలు. గతంలో ఎన్నో విషయాలు నన్ను బాధించేవి. కానీ, ఇకపై కాదు. కేవలం ప్రేమ, కృతజ్ఞతతో కొనసాగుతున్నా" - సమంత





**22**

త్రివిక్రమ్ డైరెక్షన్‌లో మహేష్‌బాబు నటిస్తున్న చిత్రం ఫస్ట్‌లుక్‌ను అర్చి 22న విడుదల చేస్తారని సమాచారం.



## బెస్ట్ డెబ్యూ యాక్టర్‌గా రష్మిక

రష్మిక మందన్నా బాలీవుడ్ స్టార్ హీరో అమితాబ్ బచ్చన్‌తో కలిసి గుడ్ బై సినిమా (హిందీ డెబ్యూ ప్రాజెక్ట్)లో మెరిసిన విషయం తెలిసిందే. ఈ సినిమాకుగాను జీ సినిమా అవార్డ్స్2023లో బెస్ట్ డెబ్యూ యాక్టర్‌గా పురస్కారం అందుకుంది రష్మిక. 'ఇది మీతోపాటు మా గుడ్‌బై టీం వల్లే.. ధన్యవాదాలు.. ఎల్లప్పుడూ మిమ్మల్ని ప్రేమిస్తూనే ఉంటానంటూ.. 'అవార్డు అందుకున్న సందర్భంగా తన సంతోషాన్ని అందరితో పంచుకుంది రష్మిక. 'నాకు చాలా చాలా ప్రత్యేకమైన రోజు. నా పర్‌ఫార్మెన్స్ కు అవార్డు రావడం పట్ల గౌరవంగా భావిస్తున్నానని' ట్వీట్ చేసింది రష్మిక. ముంబైలో జరిగిన ఈ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమానికి బ్లాక్ అవుట్ ఫిట్‌లో హాజరైంది రష్మిక మందన్నా. పొట్టి డ్రెస్‌లో హొయలుపోతూ ఈవెంట్‌కే ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ ఫొటోలు, వీడియో ప్రస్తుతం నెట్టింట్లో హల్ చల్ చేస్తున్నాయి.



## సినీ పరిశ్రమలో మరో విషాదం.. కన్నుమూసిన యువ దర్శకుడు

మలయాళ యువ దర్శకుడు జోసెఫ్ మను జేమ్స్ కన్నుమూశారు. 31 ఏళ్ల జేమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. ఈ యువ దర్శకుడి మృతితో మలయాళ చిత్ర పరిశ్రమలో విషాదం అలముకుంది. ఇక జేమ్స్ దర్శకత్వం వహించిన తొలి సినిమా 'నాన్సీ రాణి' త్వరలోనే విడుదల కానుంది. ఇంతలోనే ఆయన మరణించడం బాధాకరమంటూ.. ఆయన మృతిపై పలువురు ప్రముఖలు సంతాపం వ్యక్తం చేస్తున్నారు. జేమ్స్ బాల నటుడిగానూ అలరించాడు. 'ఐయామ్ క్యూరియస్' సినిమాలో ఆయన బాలనటుడిగా మెప్పించాడు. ఆ తర్వాత జేమ్స్ పలు మలయాళ, హిందీ, కన్నడ సినిమాలకు అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేశారు. 'నాన్సీ రాణి'కి పూర్తిస్థాయి దర్శకత్వం వహించారు.

# క్రీడలు

భారత్, ఆస్ట్రేలియా 3వ టెస్ట్ మ్యాచ్ మార్చి ఒకటో తేదీ నుంచి జరగనుంది.



## డబ్ల్యూటీసీ ఫైనల్, ఐపీఎల్-16 సీజన్‌కు బుమ్రా దూరం

వెన్ను గాయం కారణంగా గత కొన్ని నెలలుగా జట్టుకు దూరమైన టీమ్‌ఇండియా పేసర్ జస్ప్రీత్ బుమ్రా ఐపీఎల్-16 సీజన్‌కు అందుబాటులో ఉండేది అనుమానంగానే కనిపిస్తోంది. కారణం ఏంటంటే.. బుమ్రా ఇంకా గాయం నుంచి పూర్తిస్థాయిలో కోలుకోకపోవడమే. ఇక, జూన్‌లో లండన్‌లో జరిగే ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు ఇండియా అర్హత సాధిస్తే ఆ మ్యాచ్‌కల్లా కూడా బుమ్రా ఫిట్‌నెస్ సాధించే అవకాశాలు కనిపించడం లేదు.

### నేటి మ్యాచ్‌లు

వెస్టిండీస్ x సౌతాఫ్రికా
(మ.1.30 నుంచి)

## ఆసీస్‌కు ఆరోసారి మహిళల టీ20 ప్రపంచకప్

ఆల్‌రౌండ్ ప్రదర్శనతో అదరగొట్టిన ఆస్ట్రేలియా జట్టు రికార్డు స్థాయిలో ఆరోసారి మహిళల టీ20 ప్రపంచకప్ కైవసం చేసుకుంది. టోర్నీలో అపజయమన్నదే ఎరుగని ఆసీస్.. ఆదివారం జరిగిన మెగా ఫైనల్లో 19 పరుగుల తేడాతో ఆతిథ్య దక్షిణాఫ్రికాను చిత్తుచేసింది. ఆస్ట్రేలియాకు ఇది 'హ్యాట్రిక్' టైటిల్ కావడం మరో విశేషం. 2018, 2020లోనూ ఆ జట్టు విజేతగా నిలిచిన విషయం తెలిసిందే. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ ఎంచుకున్న ఆస్ట్రేలియా నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 156 పరుగులు చేసింది. బెత్ మూనీ (53 బంతుల్లో 74 నాటౌట్‌బీ 9 ఫోర్లు, ఒక సిక్సర్) అజేయ అర్ధశతకంతో అలరించగా.. గార్డ్‌నర్ (29బీ 2 ఫోర్లు, 2 సిక్సర్లు), అలీసా హీలీ (18బీ 3 ఫోర్లు) రాణించారు. దక్షిణాఫ్రికా బౌలర్లలో షబ్నమ్ ఇస్మాయిల్, మరీనే కాప్ చెరో రెండు వికెట్లు పడగొట్టారు. అనంతరం లక్ష్యఛేదనకు దిగిన దక్షిణాఫ్రికా 20 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 137 పరుగులకే పరిమితమైంది. లారా వాల్‌వార్ట్ (48 బంతుల్లో 61బీ 5 ఫోర్లు, 3 సిక్సర్లు) దంచికొట్టినా.. తక్కినవాళ్లు పెద్దగా ఆకట్టుకోలేకపోవడంతో దక్షిణాఫ్రికాకు పరాజయం తప్పలేదు. తొలిసారి మెగాటోర్నీ ఫైనల్‌కు అర్హత సాధించిన దక్షిణాఫ్రికా చివరకు రన్నరప్‌తో సరిపెట్టుకుంది. బెత్ మూనీకి 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్', గార్డ్‌నర్‌కు 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్' అవార్డులు దక్కాయి.



# టిడిపితోనే పేదలకు ఆహారభద్రత

- టిటిడిపి అధ్యక్షుడు కాసాని వెల్లడి

- చంద్రబాబు మాటలు వక్రీకరించవద్దు
- టిడిపి బలపడితే బి ఆర్ ఎస్ పునాదులకు బీటలే
- దొరల స్క్రిప్టు చదవటం బంద్ చేయండి
- బి ఆర్ ఎస్ నేతలపై కాసాని ధ్వజం



దొరలు రాసి ఇచ్చిన స్క్రిప్టును చదివేది బంద్ చేసి వాస్తవాలను మాట్లాడాలని వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డికి తెలంగాణ తెలుగుదేశం అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ స్పష్టం చేశారు. ఆహార భద్రత విషయంలో ఎన్టీఆర్ హయాంలో రూ.2 కిలో బియ్యం పథకం గురించి తమ పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు చేసిన వాఖ్యలను మంత్రి వక్రీకరించారని విమర్శించారు. తెలుగుదేశం వచ్చాకే తెలంగాణ ప్రజలు బియ్యం అన్నం తింటున్నారని చంద్రబాబు అనని మాటలను మంత్రి ఆయనకు ఆపాదించడం మూర?త్వమన్నారు.

ఆదివారం ఎన్టీఆర్ భవన్లో తెలంగాణ తెలుగుదేశం అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ఆదివారం మీడియాతో మాట్లాడారు.

తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ప్రారంభించిన రూ.2 కిలో బియ్యం పథకం ద్వారా 1983లోనే ఎన్టీఆర్ పేదవర్గాలకు ఆహారభద్రత కల్పించారాని తమ పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు చెప్పింది వాస్తవం కాదా? అని మంత్రి నిరంబన్ రెడ్డిని ప్రశ్నించారు. తెలుగుదేశం పార్టీ చేసిన అభివృద్ధి పనుల గురించి, వాటి వల్ల ప్రజల జీవన ప్రమాణాలు ఏ విధంగా పెరిగాయో తమ పార్టీ అధినేత వివరించడం తప్పేలా అవుతుంది నిలదీశారు. దీనిపై బీఆర్ఎస్ మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రజలను కించపరిచే విధంగా చంద్రబాబు మాట్లాడారని అనడంలో అర్థం లేదన్నారు. 1983కు ముందు మా టైంలో పేద, బడుగు వర్గాల ప్రజలకు ఒక్కపూట కూడా అన్నం దొరకక ఆకలి రాజ్యం పరిస్థితి ఉండేదని జ్ఞానేశ్వర్ తెలిపారు.

ఆనాడు తెలంగాణ, రాయలసీమలోని కొన్ని ప్రాంతాలలో జొన్న గట్క సజ్జలు, ఒట్టు వడ్లు, నల్ల వడ్లు, మొక్కజొన్న ఇలాంటి గట్క తిని పేదవారు బ్రతికేవారని చెప్పారు. ఒట్టు వడ్లు అంటే 15 రోజులలో పంట వచ్చేది. ఆ 15 రోజులలోనే కొన్ని వేల మంది ప్రజలు తిండికి అలమటించేవారని గుర్తుచేశారు. అలాంటి గడ్డు పరిస్థితుల్లో అధికారంలోకి వచ్చిన ఎన్టీఆర్ తినడానికి తిండి, కట్టుకోవడానికి బట్ట, ఉండడానికి ఇల్లు అనే నినాదంలో భాగంగా రూ.2 కి.లో. బియ్యం తీసుకొచ్చారన్నారు. "ఈ పథకం వల్ల ఆ రోజు ఆకలి రాజ్యం పోయింది. మేము కళ్లారా చూశాం. మా ఊళ్లలో గట్కనే ఉండేది. గంజిని తాగేవాళ్లం. ఎవరో ఎందుకు మేమే తినేవాళ్లం. ఈ విషయం గురించి దొర నిరంజన్ రెడ్డికి తెలియదేమో. ఆనాడు ధమ్ బిర్యానీ ఎక్కడ దొరుకుతుండేదో చెప్పాలి? మహబూబ్నగర్ ధమ్ బిర్యానీ దొరికిందా? ఆయన చెప్పాలి. కారంతో ముద్ద తిని ఆకలి తీర్చుకున్న రోజులవి. దొరలకు కూడా ఆనాడు సన్న బియ్యం దొరికేది కాదు. రాజహంస అని అక్కడక్కడ దొరుకుతుండేది.

ఆహార భద్రత తెలుగుదేశం పార్టీకి వచ్చాకే వచ్చింది అది వాస్తవం కాదా? చర్చకు ఎక్కడకు రమ్మంటే అక్కడకు వస్తాం" అని బీఆర్ఎస్ నేతలకు కాసాని సవాల్ విసిరారు. ఎన్టీఆర్ రూ.2 కి.లో. బియ్యం ఇచ్చారా? లేదా? ధమ్ బిర్యాని ఓల్డ్ సిటీలో కొన్ని చోట్ల ఉంటే అది బీదలకు ఎలా అందుబాటులోకి ఉంటుంది? వాస్తవ పరిస్థితులను మర్చిపోవద్దని, ముందు దొరలు రాసిన స్క్రిప్టు మంత్రి నిరంజన్ రెడ్డి చదవడం మానేయాలి" అని జ్ఞానేశ్వర్ ఘాటుగా బదులిచ్చారు.

**ముందు మీ వాగ్దానాల అమలు సంగతి తేల్చండి!**

తెలంగాణ ప్రజలకు బీఆర్ఎస్ పార్టీ ఏమి వాగ్ధానాలు ఇచ్చింది? ఏమి వాగ్ధానాలను నెరవేర్చిందో? ఏమి నెరవేర్చలేదో వంటి వాటి గురించి బీఆర్ఎస్ నాయకులు మాట్లాడితే మంచిదని జ్ఞానేశ్వర్ అన్నారు. నాలుగైదు సంవత్సరాల నుంచి కట్టిన డబుల్ బెడ్రూమ్ ఇళ్లను అర్హులైన పేదలకు ప్రభుత్వం ఎందుకు ఇవ్వటం లేదో చెప్పాలి? నిరుద్యోగభృతి ఎందుకు ఇవ్వడం లేదు? ఇచ్చిన వాగ్దానాలను చేయకుండా, టీడీపీ చేసిన పనులను చెబితే బీఆర్ఎస్ నాయకులకు ఎందుకు బాధ? తెలుగుదేశం పార్టీ ఒక్క రోజు మీటింగ్ పెడితే బీఆర్ ఎస్ నేతలకు ఇంత అక్కసు ఎందుకు? అని జ్ఞానేశ్వర్ ప్రశ్నించారు. మహబూబ్ నగర్ జిల్లా నుంచి ప్రజలు ఇంకా వలసపోతున్నారు. బీఆర్ఎస్ నాయకుల కన్నా మాకే బాగా తెలుసని అన్నారు.

**పునాదులు కదులుతాయనే బీఆర్ఎస్ నేతలకు భయం**

గ్రామగ్రామాన తెలుగుదేశం పార్టీ ఉంది.. కార్యకర్తలు, ఓటర్లు ఉన్నారని కాసాని జ్ఞానేశ్వర్ అన్నారు. "బీఆర్ఎస్ నాయకుల దౌర్జన్యాల వల్ల, పోలీసులు కేసుల వల్ల, టీడీపీ కార్యకర్తలు, బీదలు చాలా భయపడుతున్నారు. ఇంటి ఇంటికి టీడీపీ కార్యక్రమం ద్వారా తెలుగుదేశం పార్టీ గ్రామాలకు వెళ్తే బీఆర్ఎస్ పునాదులు కదులుతాయి. పెత్తందారీ, గడీల రాజ్యం కూలిపోతుంది. బీఆర్ఎస్ ఏమి ఇచ్చారు? వాటిలో ఏమి నెరవేర్చారో చర్చకు కూర్చొని మాట్లాడుదాం. వాస్తవాలు చెబితే భయమెందుకు? ఒకసారి అబద్దాలు చెప్పిచెప్పి అధికారంలోకి వచ్చారు. మళ్లీ బీఆర్ఎస్ చెప్పే అబద్దాలను జనం నమ్మరు. జనం హుషారు అయ్యారు. తెలుగుదేశం పార్టీ తెలంగాణలో తప్పకుండా అధికారంలోకి వస్తుంది. గడీల రాజ్య పోవడం ఖాయం" అని జ్ఞానేశ్వర్ స్పష్టం చేశారు.

**సంపద సృష్టికర్త చంద్రబాబు అని కేసీఆర్ ఒప్పుకున్నారు**

సంపద సృష్టించడం ఎలా అనేది చంద్రబాబుకు తెలుసునని ముఖ్యమంత్రి కేసీఆర్ ఒప్పుకున్నారని జ్ఞానేశ్వర్ అన్నారు., రూ.10 వేల కోట్ల బడ్జెట్ను రూ.50 వేల కోట్లకు పైగా పెంచిన ఘనత చంద్రబాబుదని కేసీఆర్ ఒక బహిరంగ సభలో మాట్లాడిన వీడియోను, ఇటీవలి కాలంలో శాసనసభలో కేసీఆర్ మాట్లాడుతూ బీసీలకు స్థానిక సంస్థలలో ఇచ్చినది ఎన్టీఆరేనని మాట్లాడిన వీడియోనూ ఈ సందర్భంగా విలేకరులకు వినిపించారు. బీఆర్ఎస్ అధినాయకుడికే వాస్తవాలు తెలుసునని మంత్రి నిరంజన్ రెడ్డి వాస్తవాలు తెలుసుకోవాలని జ్ఞానేశ్వర్ చురకలు అంటించారు.

హైటెక్ సిటీ, ఐటీ పార్కులు, అంతర్జాతీయ ఎయిర్పోర్ట్ తదితర నిర్మాణాలను చంద్రబాబు, తెలుగుదేశం పార్టీ నిర్మించింది వాస్తవం కాదా? అని బీఆర్ ఎస్ నేతలను జ్ఞానేశ్వర్ ప్రశ్నించారు. నగరానికి 5 కి.మీ.లకు దూరంలో ఉన్న గ్రామాలలో రూ.12,900 చొప్పున ఇచ్చి లక్షలాది ఇళ్లను ఆనాడు ఎన్టీఆర్ నిర్మించారని చెప్పారు. "నేను జడ్పీ ఛైర్మన్ గా ఉన్నప్పుడే చెక్ డ్యామ్లను నిర్మించాం. అప్పుడే వాటర్ లెవల్స్ పెరిగాయి. ఆ రోజులలోనే చెరువులు, కాలువలు పారాయి. చర్చకు నిరంజన్ రెడ్డి ఎక్కడికి రమ్మంటే అక్కడికి వస్తాం. " అని కాసాని సవాల్ విసిరారు. మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కాట్రగడ్డ ప్రసూన, తెలుగుదేశం పార్టీ జాతీయ అధికార ప్రతినిధి తిరునగరి జ్యోత్స్న, రాష్ట్ర నాయకులు అట్లూరి సుబ్బారావు, టీటీడీపీ మీడియా కో-ఆర్డినేటర్ బియ్యని సురేష్, ఏపీ ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు ఆజ్మీరా రాజునాయక్, రాష్ట్ర నాయకులు షేక్ ఆరిఫ్, బుగిడి అనూప్ పాల్గొన్నారు.

## ప్రీతి మృతికి నివాళి



వైద్య విద్యార్థిని డా.ప్రీతి మృతి పట్ల ప్రభుత్వం మొండి వైయికిరి వెంటనే మారాలన్న డిమాండ్ తో అని కోదాడ లో లంబాడీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో సోమవారం కొవ్వొత్తి ర్యాలీ నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు ముత్తినేని సైదేశ్వరావు ఉన్నం హన్మంతరావు, ఉప్పుగండ్ల శ్రీనివాసరావు, పిడతల శ్రీనివాసరావు, గద్దేమురళి, వివేకానంద, సైదానాయక్, కోట్యానాయక్, రాజానాయక్, లక్ష్మి, పద్మ, విజయలక్ష్మీ వాల్యానాయక్, పాలూరి సత్యనారాయణ, బడుగుల సైదులు, రామాంజనేయులు, హన్మంతరావు, విజయ్, బట్టు నాయక్, పలువురు లంబాడీహక్కుల సమితి సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఘనమైన నివాళి అర్పించారు.



మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు కుమారుడి వివాహ రిసెప్షన్‌కు హాజరై నూతన దంపతులు హరీష్ - సత్య కృష్ణలను ఆశీర్వదించిన టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు